# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు | చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 2 బులిటెన్ : 261 (కాంప్లిమెంటరీ కాపీ) 6 - 6 - 2024 పేజీలు : 14 | Digital Edition




# మోదీ.. మూడోస్సారి!

- ఎన్డీయే సారథిగా మళ్లీ ఏకగ్రీవ ఎన్నిక
- కూటమి భేటీలో బాబుకు ప్రత్యేక ప్రాధాన్యం
- రేపు ఎన్డీయే పక్ష ఎంపీల సమావేశం
- కూటమి నేతగా లాంఛనంగా మోదీ ఎన్నిక
- అనంతరం రాష్ట్రపతిని కలిసి నివేదన
- 8 లేదా 9న మోదీ సహా కేబినెట్ ప్రమాణం
- మంత్రివర్గంలో చేరతాం: చంద్రబాబు
- ప్రధాని ప్రమాణానికి హాజరవుతా
- 12న మా ప్రమాణానికి మోదీని ఆహ్వానిస్తా
- టీడీపీ అధినేత చంద్రబాబు వెల్లడి

- అమిత్ షాకు శాఖ మార్పు?
- కొత్త కేబినెట్‌లో పలువురు తాజా మాజీలకు ఉద్వాసన
- టీడీపీ, జేడీయూలకు కీలక శాఖలు దక్కే అవకాశం
- గెలుపోటములు సహజమే: నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ, జూన్ 5:

నరేంద్ర మోదీని ముచ్చటగా మూడోసారి ఎన్డీయే సారథిగా భాగస్వామ్య పక్షాల నేతలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నెల 8 లేదా 9న మోదీ, కొత్త మంత్రులు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. బుధవారం సాయంత్రం 4 గంటలకు ఢిల్లీలోని ప్రధాని నివాసంలో ఎన్డీయే మిత్రపక్షాల సమావేశం జరిగింది. ఎన్డీయేలో బీజేపీ తర్వాత అత్యధిక స్థానాలున్న చంద్రబాబుకు ఈ భేటీలో ప్రత్యేక ప్రాధాన్యం లభించింది. మోదీ పక్కనే ఆయన ఆసీనులయ్యారు. దాదాపు గంటన్నర జరిగిన భేటీలో చంద్రబాబుతోపాటు జనతాదళ్ (యు) అ?ధ్యక్షుడు, బిహార్ సీఎం నితీశ్‌కుమార్, శివసేన అధినేత, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, జనసేనాని పవన్ కల్యాణ్, ఎల్‌జేపీ (రాంవిలాస్) అధ్యక్షుడు చిరాగ్ పాశ్వాన్ సహా మిత్రపక్షాల నేతలు పాల్గొన్నారు. వివరాలు 2లో



# కేసీఆర్ చుట్టూ ముండ్లు

- కోడ్ ముగియగానే నోటీసులు
- విచారణకు హాజరవుతారా ?
- కోర్టుకు వెళతారా ?
- బీఆర్ఎస్ వర్గాల్లో సమాలోచనలు

హైదరాబాద్:

బీఆర్ఎస్ అధినేత కే.చంద్రశేఖర్‌రావుకు ప్రస్తుత రాజకీయ పరిస్థితి ముందు నుయ్యి వెనుక గొయ్యిలా తయారైంది. ఒకవైపు పార్టీ రోజురోజుకు బలహీనపడుతుండటం, మరోవైపు కేసులు ఆయన్ను చుట్టుముడుతుండటమే ఇందుకు మూలం. గత పదేండ్లుగా అపరిమిత అధికారాలను అనుభవించిన ఆయనకు ఇప్పుడు దిక్కు తోచడం లేదు. వివరాలు 2లో

# బీజేపీ కోసం బీఆర్ఎస్ ఆత్మబలిదానం

## ఆపార్టీకి డిపాజిట్లు గల్లంతు



- క్రాస్‌ఓటింగ్‌తోనే ఆపార్టీకి డిపాజిట్లు గల్లంతు
- కేసీఆర్ రాజకీయ జూదరి
- ఆయనకు కుట్రలు, కుతంత్రాలే తెలుసు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆత్మప్రభోదానుసారం నడుచుకోవాలి
- ఇది మాకు రెఫరెండమే..ప్రజల ఆశీర్వాదం దక్కింది
- అసెంబ్లీ ఎన్నికల కంటే ఓట్ల శాతం పెరిగింది
- రాహుల్‌గాంధీ పాదయాత్రతో దేశమంతటా మెరుగైన ఫలితాలు
- మోడీ గ్యారంటీలకు కాలం చెల్లింది..ఆయన తప్పుకోవాలి
- చంద్రబాబు ఆహ్వానిస్తే ప్రమాణస్వీకారానికి వెళ్తా : సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్:

తెలంగాణలో బీజేపీ అభ్యర్థులను గెలిపించడానికి బీఆర్ఎస్ నాయకులు ఆత్మబలిదానం, అవయవదానం చేశారని రాష్ట్ర ముఖ్యమంత్రి, టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి విమర్శించారు. వివరాలు 2లో

# మోదీ.. మూడోస్సారి!

ఎన్డీయే సారథిగా మళ్లీ ఏకగ్రీవ ఎన్నిక

కూటమి భేటీలో బాబుకు ప్రత్యేక ప్రాధాన్యం

రేపు ఎన్డీయే పక్ష ఎంపీల సమావేశం

కూటమి నేతగా లాంఛనంగా మోదీ ఎన్నిక

అనంతరం రాష్ట్రపతిని కలిసి నివేదన

8 లేదా 9న మోదీ సహా కేబినెట్ ప్రమాణం

మంత్రివర్గంలో చేరతాం: చంద్రబాబు

ప్రధాని ప్రమాణానికి హాజరవుతా

12న మా ప్రమాణానికి మోదీని ఆహ్వానిస్తా

టీడీపీ అధినేత చంద్రబాబు వెల్లడి

అమిత్ షాకు శాఖ మార్పు?

కొత్త కేబినెట్‌లో పలువురు తాజా మాజీలకు ఉద్వాసన

టీడీపీ, జేడీయూలకు కీలక శాఖలు దక్కే అవకాశం

గెలుపోటములు సహజమే: నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ, జూన్ 5:

నరేంద్ర మోదీని ముచ్చటగా మూడోసారి ఎన్డీయే సారథిగా భాగస్వామ్య పక్షాల నేతలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నెల 8 లేదా 9న మోదీ, కొత్త మంత్రులు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. బుధవారం సాయంత్రం 4 గంటలకు ఢిల్లీలోని ప్రధాని నివాసంలో ఎన్డీయే మిత్రపక్షాల సమావేశం జరిగింది. ఎన్డీయేలో బీజేపీ తర్వాత అత్యధిక స్థానాలున్న చంద్రబాబుకు ఈ భేటీలో ప్రత్యేక ప్రాధాన్యం లభించింది. మోదీ పక్కనే ఆయన ఆసీనులయ్యారు. దాదాపు గంటన్నర జరిగిన భేటీలో చంద్రబాబుతోపాటు జనతాదళ్ (యు) అ?ధ్యక్షుడు, బిహార్ సీఎం నితీశ్‌కుమార్, శివసేన అధినేత, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, జనసేనాని పవన్ కల్యాణ్, ఎల్‌జేపీ (రాంవిలాస్) అధ్యక్షుడు చిరాగ్ పాశ్వాన్ సహా మిత్రపక్షాల నేతలు పాల్గొన్నారు. మోదీనే కూటమి సారథిగా ఎన్నుకోవాలని ప్రతిపాదించారు. సదరు తీర్మానంపై 16 పార్టీలకు చెందిన 21 మంది ఎన్డీయే నేతలు సంతకాలు చేశారు. శుక్రవారం ఎన్డీయే ఎంపీల సమావేశం జరుగుతుంది. ఆ సందర్భంగా వారంతా మోదీని లాంఛనంగా తమ నేతగా ఎన్నుకుంటారు. అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా కోరతారు. 8 లేద 9వ తేదీన మోదీ ప్రమాణ స్వీకారం చేస్తారు. శుక్రవారం ఎంపీల సమావేశం తర్వాత మిత్రపక్షాల నేతలు వేరుగా భేటీ అవుతారు. మంత్రివర్గంలో ఎవరెవరు ఉండాలి.. ఏ పార్టీకి ఎన్ని పదవులివ్వాలో చర్చిస్తారు. రాజకీయ అనిశ్చితికి ఆస్కారం లేకుండా త్వరత్వరగా ఈ ప్రక్రియ ముగించాలని చంద్రబాబు, నితీశ్ గట్టిగా సూచించినట్లు ఎన్డీయే వర్గాలు తెలిపాయి. కాగా ప్రస్తుతం మోదీ కేబినెట్‌లో ఉన్న పలువురు మంత్రులకు ఉద్వాసన తప్పదని, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు ఈసారి హోంశాఖ కాకుండా వేరే శాఖను కేటాయించవచ్చన్న ప్రచారం జరుగుతోంది. టీడీపీ, జేడీయూ ఎంపీలకు కీలక మంత్రిపదవులు దక్కే అవకాశాలున్నాయని ఎన్డీయే వర్గాలు పేర్కొన్నాయి. కాగా.. మోదీ కేబినెట్‌లో చేరాలని తమ పార్టీ నిర్ణయించినట్లు చంద్రబాబు వెల్లడించారు. ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ.. శుక్రవారం తాను మళ్లీ ఢిల్లీ వస్తానని, మోదీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కూడా హాజరవుతానని ఆయన చెప్పారు. ప్రభుత్వంలో చేరేందుకు తాను ఎలాంటి డిమాండ్లూ పెట్టలేదన్నారు. తన మంత్రివర్గ ప్రమాణ స్వీకారానికి ప్రధాని మోదీని ఆహ్వానించనున్నట్లు ఆయన వెల్లడించారు.

మోదీ పక్కనే బాబు, నితీశ్

ఎన్డీయే సమావేశంలో చంద్రబాబుకు అత్యంత కీలక ప్రాధాన్యం లభించింది. ప్రధాని తన పక్కనే ఆయన్ను కూర్చోబెట్టుకున్నారు. బాబు పక్కన నితీశ్, ఆయన పక్కన షిండే కూర్చున్నారు. భేటీలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, ఆ పార్టీ అగ్ర నేతలు అమిత్‌షా, రాజ్‌నాథ్‌సింగ్, జేడీఎస్ నేత కుమారస్వామి, ఎన్‌సీపీ (అజిత్ పవార్) నేత ప్రఫుల్ పటేల్ తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో చంద్రబాబుతో పాటు ప్రతి ఒక్కరూ మాట్లాడుతూ మోదీ నాయకత్వాన్ని సమర్థించారు. దేశ నిర్మాణం కోసం ఆయన కష్టపడి పనిచేశారని, ఆయన నాయకత్వంలో దేశం కొత్త పుంతలు తొక్కిందని, ప్రపంచ దేశాల్లో భారత్ గౌరవాన్ని ఇనుమడింప చేశారని ప్రశంసించారు. 'వికసిత్ భారత్'పై ఆయనకు స్పష్టమైన దృక్పథం ఉందని తెలిపారు. పేదరిక నిర్మూలన దిశగా మోదీ కృషిని శ్లాఘించారు. గత పదేళ్లలో మోదీ నాయకత్వంలో అవలంబించిన ప్రజా సంక్షేమ పథకాల వల్ల ప్రతి రంగంలోనూ దేశం అభివృద్ధి చెందిందని, ఆరు దశాబ్దాల తర్వాత భారత ప్రజలు మూడో సారి స్పష్టమైన మెజారిటీతో బలమైన నాయకత్వాన్ని ఎన్నుకున్నారని తీర్మానంలో పేర్కొన్నారు. భారత దేశ వారసత్వ సంపదను కాపాడుతూ.. ప్రతి పౌరుడి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు, దేశాభివృద్ధికి ఎన్డీయే కృషి చేస్తుందన్నారు.

చరిత్రాత్మక తీర్పు

ఎన్డీయే ప్రభుత్వానికి అనుకూలంగా ప్రజలు చరిత్రాత్మక తీర్పు ఇచ్చారని మోదీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆరు దశాబ్దాల తర్వాత కేంద్రంలో ఒకే ప్రభుత్వం వరుసగా మూడోసారి కొలువుదీరడం ఇదే ప్రథమమన్నారు. ఈ ఘన విజయంలో చంద్రబాబుది కీలక పాత్రని కొనియాడారు. 543 స్థానాల లోక్‌సభలో ఎన్డీయే తాజా ఫలితాల్లో 293 స్థానాలు సాధించగా.. ఇందులో బీజేపీ వాటా 240. సొంతగా ప్రభుత్వ ఏర్పాటుకు 272 స్థానాలు అవసరం కాగా.. ఆ పార్టీ 32 సీట్ల దూరంలో ఉండిపోయింది. ఈ నేపథ్యంలో ఎన్డీయేలో బీజేపీ తర్వాత సంఖ్యాపరంగా టీడీపీ (16), జేడీయూ (12) పెద్ద పార్టీలు కీలకంగా మారాయి.

బాబు బస వద్ద భారీ జన సందోహం

ఢిల్లీలో చంద్రబాబు బస చేసిన అశోకా రోడ్డులోని టీడీపీ ఎంపీ రామ్మోహన్‌నాయుడి నివాసానికి భారీ ఎత్తున జనం తరలివచ్చారు. ఆయన బయటకు రాగానే చంద్రబాబు జిందాబాద్, తెలుగుదేశం జిందాబాద్ అని నినాదాలు చేశారు. టీడీపీ అధినేతను కలుసుకునేందుకు ఢిల్లీలోని ప్రముఖ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, రాజ్‌దీప్ సర్దేశాయ్, వినోద్ శర్మ సహా పలువురు సీనియర్ జర్నలిసులు వచ్చారు. సీనియర్ న్యాయవాదులు సిద్ధార్థ లూథ్రా, జీవీ రావు కూడా ఆయన్ను కలిశారు. కాగా.. చంద్రబాబు తిరిగి వెళ్లే ముందు తెలంగాణ భవన్‌లో ఉన్న తెలంగాణ గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.

జయాపజయాలు రాజకీయాల్లో భాగం!

గెలుపు, ఓటమి అనేవి రాజకీయాల్లో భాగమని ప్రధాని మోదీ అన్నారు. గడిచిన పదేళ్లలో బాగా పనిచేశామని, అదే ఒరవడిని కొనసాగిస్తామని చెప్పారు. బుధవారం ఢిల్లీలో ఎన్డీయే సర్కారు చివరి కేబినెట్ భేటీలో మోదీ మాట్లాడారు. పదేళ్లలో ఉత్తమ పనితీరు కనబర్చారంటూ కేంద్ర మంత్రులను ప్రశంసించారు. జయాపజయాలు రాజకీయాల్లో భాగమని, అంకెల క్రీడ కొనసాగుతూనే ఉంటుందని పేర్కొన్నారు.

12న బాబు ప్రమాణ స్వీకారం

అమరావతి, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): ఏపీ సీఎంగా చంద్రబాబు ఈ నెల 12న పదవీ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. తొలుత ఈ నెల 9న ప్రమాణం చేయాలనుకున్నారు. అయితే ప్రధాని మోదీ, కేంద్ర కేబినెట్ 8 లేదా 9న ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ నేపథ్యంలో 12న తాను పదవీప్రమాణం చేయాలని చంద్రబాబు నిర్ణయించారు.

చంద్రబాబుతో స్టాలిన్ భేటీ

తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ బుధవారం ఢిల్లీ విమానాశ్రయంలో చంద్రబాబును కలిశారు. అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించినందుకు పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. అనంతరం ఆయన ట్వీట్ చేస్తూ..'తలైవర్ కలైంగర్ కరుణానిధికి సుదీర్ఘకాలం మంచి మిత్రుడైన చంద్రబాబును ఢిల్లీ ఎయిర్‌పోర్టులో కలిశాను. శుభాకాంక్షలు తెలియజేశాను. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నడుమ ఉన్న సోదర సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు కృషిచేస్తాం. కేంద్ర ప్రభుత్వంలో ఆయన కీలక పాత్ర పోషిస్తారని.. దక్షిణాది రాష్ట్రాల హక్కుల కోసం కృషిచేస్తారని నాకు నమ్మకం ఉంది' అని తెలిపారు. ఎన్డీయే భేటీకి హాజరయ్యేందుకు చంద్రబాబు అమరావతి నుంచి ఢిల్లీ చేరుకోగా.. ఇండియా కూటమి సమావేశంలో పాల్గొనేందుకు స్టాలిన్ కూడా వెళ్లారు.

# కేసీఆర్ చుట్టూ ముండ్లు

హైదరాబాద్:

బీఆర్ఎస్ అధినేత కే.చంద్రశేఖర్‌రావుకు ప్రస్తుత రాజకీయ పరిస్థితి ముందు నుయ్యి వెనుక గొయ్యిలా తయారైంది. ఒకవైపు పార్టీ రోజురోజుకు బలహీనపడుతుండటం, మరోవైపు కేసులు ఆయన్ను చుట్టుముడుతుండటమే ఇందుకు మూలం. గత పదేండ్లుగా అపరిమిత అధికారాలను అనుభవించిన ఆయనకు ఇప్పుడు దిక్కు తోచడం లేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండటం, కేంద్రంలో మోదీ సర్కారు ఏకంగా తన కూతుర్నే జైల్లో పెట్టడంతో కేసీఆర్ డిఫెన్స్‌లో పడిపోయారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు బీఆర్ఎస్ భవిష్యత్‌ను తేల్చనున్నాయి. ఒకవేళ ఫలితాలు కొంతలో కొంతైనా అనుకూలంగా వచ్చినా తక్షణ భౌతిక పరిస్థితి మాత్రం మారే అవకాశాలు లేవని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఎందుకంటే సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం దగ్గర నుంచి ఫోన్ ట్యాపింగ్, విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు, చేప పిల్లల పంపిణీ, హరితహారంలో చోటుచేసుకున్న అవినీతి, అక్రమాలు కేసీఆర్ మెడకు చుట్టుకునే పరిస్థితులు అధికంగా కనిపిస్తున్నాయి. సీబీఐ, ఈడీ కేసులతో తన కుమార్తె, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గత రెండు నెలలుగా ఢిల్లీ తీహార్ జైల్లో ఉన్నారు. ఇప్పటివరకు ఆయన కనీసం పరామర్శకు కూడా వెళ్లలేని పరిస్థితుల్లో ఇరుక్కుపోయారు. కేటీఆర్, హరీశ్‌రావు బెయిల్ కోసం శతథా ప్రయత్నం చేస్తున్నా, పరిస్థితి నిరాశాజనకంగానే ఉంటున్నది. పార్లమెంటు ఎన్నికల కోడ్ ముగియగానే కేసీఆర్‌కు నోటీసుల పర్వం కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రధానంగా మూడు అంశాల్లో ఆయన్ను విచారణకు పిలవనున్నారని తెలిసింది. తక్షణం కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం. సుందిళ్ల బ్యారేజీలు విఫలమైన నేపథ్యంలో ఆయనకు జస్టిస్ పినాకిని చంద్రఘోష్ కమిషన్ నోటీసులు ఇవ్వనుంది. కాకపోతే ఈనెలాఖరులోగా నోటీసులు జారీకానున్నాయని తెలిసింది. ముందుగా అధికారులు, ఇతరులను విచారణకు పిలిచి, ఆ తర్వాతే కాళేశ్వరం నిర్మాణంలో కీలకంగా వ్యవహరించిన కేసీఆర్‌కూ నోటీసు ఇచ్చే పరిస్థితి ఉందని బీఆర్ఎస్ నేతలే అభిప్రాయ పడుతున్నారు. ఇకపోతే ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఇప్పటికే రాష్ట్రంలో రాజకీయ ఉద్రిక్తతకు దారితీసింది. పోలీసు ఉన్నతాధికారులు, ఇతర సిబ్బందిని ప్రయివేటు సైన్యంలా వాడుకుంటూ ప్రతిపక్ష పార్టీలను, నేతలను టార్గెట్ చేశారనే ఆరోపణలు కేసీఆర్ ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా సీఎం రేవంత్‌ను టీడీపీలో ఉన్నప్పుడు ఇబ్బంది పెట్టిన విషయం అందరికీ తెలిసిందే. ఇప్పటికే అరెస్టయి జైల్లో కాలం గడుపుతున్న రాధాకిషన్‌రావు, ప్రవీణ్‌రావు, భుజంగరావు, తిరుపతన్న విచారణ సందర్భంగా కేసీఆర్ ఆదేశాల మేరకే తాము ఎస్ఐబీని అడ్డంపెట్టుకుని వ్యవహారాలను నడిపామని వాంగ్మూలం ఇచ్చారనే ప్రచారం జరుగుతున్నది. ఎస్ఐబీ చీఫ్‌గా పనిచేసి రాజీనామా చేసిన ప్రభాకర్‌రావును హైదరాబాద్‌కు రాకుండా అడ్డుకోవడానికే హరీశ్‌రావును అమెరికా పంపారని మంత్రి కోమటిరెడ్డి వెంకటర్‌రెడ్డి సైతం విమర్శించిన విషయం విదితమే. కాగా విద్యుత్ కొనుగోళ్ల అంశంలోనూ జస్టిస్ చల్లా నర్సింహ్మారెడ్డి కమిషన్ కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వనుందని అంటున్నారు. ఇందులో ట్రాన్స్‌కో మాజీ సీఎండీ ప్రభాకర్‌రావు కీలకంగా వ్యవహరించిన సంగతి తెలిసిందే. లోక్‌సభ ఎన్నికల ఫలితాల అనంతరం ఆయా కేసుల విషయంలో కేసీఆర్‌కు ఇబ్బందులు తలెత్తే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటివరకు కేసీఆర్‌పై నేరుగా ఎఫ్ఐఆర్ నమోదు కానప్పటికీ, విచారణకు పిలిస్తే హాజరవుతారా ? లేక ఆ నోటీసులపై కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకుంటారా ? అనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న.

# విద్యార్థుల బస్సు పాసుల జారీకి ఆర్టీసీ సిద్ధం

2024-25 విద్యాసంవత్సరానికి ఏర్పాట్లు

- ప్రభుత్వ, ఎయిడెడ్ స్కూళ్లకు అడ్మినిస్ట్రేటివ్ చార్జీల మినహాయింపు
- అడ్మినిస్ట్రేటివ్ చార్జీలు చెల్లించే ప్రయివేట్ విద్యాసంస్థలకే బస్సు పాసుల జారీ

త్వరలో పాఠశాలలు, కళాశాలలు తెరుచుకోనున్న నేపథ్యంలో టీఎస్ ఆర్టీసీ గ్రేటర్ హైదరాబాద్ జోన్ స్టూడెంట్ బస్‌పాసుల జారీకి సిద్ధమవుతోంది. 2024-25 సంవత్సరానికి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా స్టూడెంట్స్ బస్సు పాస్‌లను జారీ చేయటానికి ఏర్పాట్లు చేసింది. బస్సు పాసుల కోసం విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా టీఎస్‌ఆర్టీసీ గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి.వెంకటేశ్వర్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

విద్యార్థులు ఈనెల ఒకటో తేదీ నుంచి గ్రేటర్ హైదరాబాద్ జోన్ పరిధిలోని అబిడ్స్, అఫ్జల్‌గంజ్, అరాంఘర్, బాలానగర్, బోరబండ, సీబీఎస్, చార్మినార్, దిల్‌సుఖ్ నగర్, ఈసీఐఎల్ క్రాస్ రోడ్, ఫారుఖ్‌నగర్, జీహెచ్‌ఎంసీ హెడ్ ఆఫీస్, ఘట్కేసర్, హయత్‌నగర్, ఇబ్రహీంపట్నం, జేబీఎస్, కాచిగూడ, కోఠి టెర్మినల్, కేపీహెచ్‌బీ, కూకట్‌పల్లి బస్సు స్టేషన్, ఎల్‌బీ నగర్, లింగంపల్లి, లోతుకుంట, మేడ్చల్, మెహిదీపట్నం, మిధాని, మొయినాబాద్, ఎన్‌జీవో కాలనీ, పటాన్‌చెరు, రైతీఫైల్-సికింద్రాబాద్, ఆర్‌జీఐ ఎయిర్‌పోర్టు, రిసాలా బజార్, సనత్‌నగర్, శంషాబాద్, ఎస్‌ఆర్‌నగర్, షాపూర్‌నగర్, సుచిత్ర, తార్నాక, తక్కుగూడ, ఉప్పల్ క్రాస్ రోడ్, వనస్థలిపురం, ఉమ్మెన్ కాలేజీ కోఠిలోని బస్సు పాసు కేంద్రాల్లో పాస్‌లు పొందవచ్చు. 12 ఏండ్లలోపు బాలురు (7వ తరగతి), 18 ఏండ్లలోపు బాలికలకు(10వ తరగతి) ఉచిత బస్‌పాసులు జారీ చేస్తారు. దరఖాస్తు ఫారాన్ని ఆర్టీసీ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలి. దానిని పూర్తిచేసి ఫొటో పైన, బోనఫైడ్ సర్టిఫికెట్ కాలమ్‌లో ప్రిన్సిపాల్/హెడ్ మాస్టర్ సంతకం చేయించాలి. ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశాన్ని కూడా కల్పిం చారు. ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారికి ప్రత్యేక కౌంటర్‌లో పాసులు జారీ చేస్తారు. మరిన్ని వివరాలకు టీఎస్ ఆర్టీసీ వెబ్‌సైట్ లేదా 8008204216కు సంప్రదించాలి.

విద్యార్థులకు జారీ చేయు బస్సు పాసులు

క్ర.సం బస్ పాస్‌ల వివరాలు ధర(రూ.లలో )

1. స్టూడెంట్ జనరల్ పాస్ (నెలకు) 400
2. స్టూడెంట్ జనరల్ పాస్ (మూడు నెలలకు) 1200
3. స్టూడెంట్ రూట్‌పాస్(మూడు నెలలకు) 450(4కి.మీ) (600(8కి.మీ),900(12కి.మీ),1150(18కి.మీ),1350(22కి.మీ))
4. స్టూడెంట్ గ్రేటర్ హైదరాబాద్ పాస్ (నెలకు) 400o70 (ప్ర.2కి.మీ.కు)
5. స్టూడెంట్ గ్రేటర్ హైదరాబాద్ పాస్ (మూడు నెలలకు) 1200o210 (ప్ర.2కి.మీ.కు)6. స్టూడెంట్ సిటీ స్పెషల్ పాస్ (నెలకు) 450
7. స్టూడెంట్ సిటీ స్పెషల్ పాస్ (మూడు నెలలకు) 1350
8. స్టూడెంట్ ఎక్స్‌క్లూజివ్ పాస్ (నెలకు) 1020 (16కి.మీ.కు)
9. స్టూడెంట్ ఎక్స్‌క్లూజివ్ మెట్రో ఎక్స్‌ప్రెస్ పాస్(నెలకు) 1190 (16కి.మీ)
10. 12 ఏండ్లలోపు విద్యార్థులకు ఉచిత పాస్ (7వ తరగతి వరకు) ఉచితం
11. 18 ఏండ్లలోపు విద్యార్థినులకు ఉచిత పాస్ (10వ తరగతి వరకు) ఉచితం

# తొలకరి పలకరింపు..

హైదరాబాద్‌లో కుండపోత.. బేగంబజార్‌లో 8.8 సెం.మీ.

నల్లగొండ జిల్లా మద్దిరాలలో 5, చౌటుప్పల్‌లో 4 సెం.మీ.

భద్రాద్రి, రంగారెడ్డి జిల్లాల్లో పిడుగు పడి ఇద్దరు మృతి

మంగళ్‌హాట్‌లో గుట్టపై నుంచి రాయిపడి చిన్నారి దుర్మరణం

వచ్చే 2 రోజులు వర్షాలే.. పాలమూరు, రంగారెడ్డిలో భారీగా!

హైదరాబాద్‌లో రోడ్లను ముంచెత్తిన వరద.. స్తంభించిన ట్రాఫిక్

మైత్రీవనంలో మునిగిన కార్లు, బైక్‌లు

ఎర్రమంజిల్‌లో తెరుచుకోని మెట్రో తలుపులు.. ఎల్బీనగర్‌లో ఎగ్జిట్ కష్టాలు

నైరుతి రుతుపవనాల రాకతో రాష్ట్రాన్ని తొలకరి పలకరించింది. పలు జిల్లాల్లో బుధవారం వర్షాలు కురిశాయి. సాయంత్రం వేళ గంటన్నర పాటు కుండపోత వానతో హైదరాబాద్ తడిసి ముద్దయింది. ప్రధాన రహదారులను వరద ముంచెత్తింది. బేగంబజార్‌లో అత్యధికంగా 8.8, బండ్లగూడలో 8.1, సర్దార్ మహల్‌లో 8 సెం.మీ. వర్షపాతం నమోదైంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పలుచోట్ల భారీ వర్షం పడింది. సూర్యాపేట జిల్లా మద్దిరాల (5 సెంమీ.), యాదాద్రి జిల్లా చౌటుప్పల్ (4 సెం.మీ.)లో రెండు గంటల పాటు ఎడతెరిపి లేని వాన కురిసింది. వలిగొండలో మోస్తరు వర్షం పడింది. సంగారెడ్డిలో ఉరుములు, మెరుపులతో గంటసేపు వాన కురవడంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి.

నాలుగు గంటలు ట్రాఫిక్ నరకం

భారీ వర్షం హైదరాబాద్‌లో చిక్కులు తెచ్చిపెట్టింది. హయత్‌నగర్ నుంచి కూకట్‌పల్లి వరకు, ఉప్పల్ నుంచి గచ్చిబౌలి దాక కిలోమీటర్ల మేర వాహనాలు భారీగా బారులు తీరాయి. మైత్రీవనం చౌరస్తాను వరద ముంచెత్తింది. కార్లు, ద్విచక్ర వాహనాలు సగానికిపైగా మునిగాయి. రెండు గంటలకు పైగా ట్రాఫిక్ జామ్ అయింది. సాయంత్రం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు ట్రాఫిక్ సమస్య నెలకొంది. బేగంబజార్, బండ్లగూడ, కూకట్‌పల్లి, యూసుఫగూడ, కృష్ణానగర్, ఖైరతాబాద్, విజయ్‌నగర్ కాలనీ, శ్రీనగర్ కాలనీ తదితర ప్రాంతాల్లో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. గచ్చిబౌలి, కూకట్‌పల్లి, మోతీనగర్, బాచుపల్లి, శేరిలింగంపల్లి, బేగంబజార్‌లో విద్యుత్తుకు అంతరాయం వాటిల్లింది.

చుక్కలు చూపిన మెట్రో

వర్షం నేపథ్యంలో ప్రజలు మెట్రో రైల్ వైపు మొగ్గుచూపారు. పరిమితికి మించడంతో ఊపిరాడని పరిస్థితి నెలకొంది. రాత్రి 10.30 వరకు రద్దీ కొనసాగింది. ఎల్‌బీనగర్ నుంచి మియాపూర్ వెళ్తున్న సర్వీస్.. ఎర్రమంజిల్ స్టేషన్‌లో ఆగాక 10 నిమిషాలు డోర్లు తెరుచుకోలేదు. ప్రయాణికులు డోర్లు కొడుతూ కేకలు వేయడంతో ఆందోళన నెలకొంది. కొందరు వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టారు. ఇక్కడ సమస్య పరిష్కరించినప్పటికీ సిగ్నలింగ్ ఇబ్బందితో మిగతా రైళ్లు నెమ్మదిగా నడిచాయి. ఎల్‌బీనగర్ స్టేషన్‌లో రాత్రి ప్లాట్‌ఫారంలపై నుంచి బయటకు వెళ్లే మెషిన్లు పనిచేయకపోవడంతో 20 నిమిషాలు ప్రయాణికులు ఆగిపోయారు.



మామిడి చెట్టుపై పిడుగుతో బాలుడు..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండలం సీతానగరం గ్రామానికి చెందిన బదిర బాలుడు మేకల సంతోష్ (13) పిడుగుపాటుతో చనిపోయాడు. సమీప బంధువులు గొగ్గల రంజిత్, శివశంకర్, శివశంకర్‌తో మామిడి చెట్టు నీడలో ఆడుకుంటూ కాయలు సేకరిస్తుండగా.. గాలి, ఉరుములు, మెరుపులతో వర్షం కురిసి పిడుగుపడింది. రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం సంకేపల్లిగూడలో బేగరి వెంకటయ్య (45) పిడుగుపాటుతో చనిపోయాడు. చేవెళ్ల మండలం గుండాలకు చెందిన ఇతడు పనికోసం షాద్‌నగర్ వచ్చాడు. సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలం నాగిరెడ్డిపల్లిలో పిడుగు పడి ఓ వ్యక్తికి గాయాలయ్యాయి. భద్రాద్రి జిల్లా కరకగూడెం మండలం కొత్తగూడెంలో పిడుగు పడి మూడు ఎద్దులు, నల్లగొండ జిల్లా పెద్దవూర మండలం పూల్యాతండా, నీరుటువానిగూడెంలో 20 మేకలు మృత్యువాత పడ్డాయి.వలస కూలీ ఇంట్లో విషాదం..

నిద్రిస్తున్న చిన్నారిపై రాయి పడి మృతి చెందిన ఘటన హైదరాబాద్ మంగళ్‌హాట్‌లో జరిగింది. ఆళ్లబండ గుట్టలో బిహార్‌కు చెందిన మహ్మద్ షౌకత్ భార్య తంజీర్ బేగంతో జీవిస్తున్నాడు. మంగళవారం అర్ధరాత్రి భారీ వర్షానికి గుట్టపై నుంచి దొర్లిన బండరాయి షౌకత్ కూతురు (2)పై పడడంతో తీవ్ర గాయాలకు గురై అక్కడికక్కడే మృతి చెందింది. మరో ఇద్దరు చిన్నారులకు గాయాలయ్యాయి.

ఐదు జిల్లాలకు భారీ వర్షాలు

నైరుతి రుతుపవనాలు తెలంగాణలోని నారాయణపేట, ఏపీలోని నర్సాపూర్ మీదుగా వెళ్తున్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాబోయే 3-4 రోజుల్లో కర్ణాటకలోని ఇతర ప్రాంతాలు, తెలంగాణ, కోస్తాంధ్రలోని మరికొన్ని ప్రాంతాల్లో ప్రవేశించ వచ్చని వెల్లడించింది. వచ్చే రెండు రోజుల్లో తెలంగాణలోని దాదాపు అన్ని జిల్లాల్లోనూ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. నల్లగొండ, సంగారెడ్డి, మెదక్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడా పది సెంటీమీటర్ల లోపు వర్షాలు కురవొచ్చని చెప్పింది.

# బీజేపీ కోసం బీఆర్ఎస్ ఆత్మబలిదానం

క్రాస్‌ఓటింగ్‌తోనే ఆపార్టీకి డిపాజిట్లు గల్లంతు

- కేసీఆర్ రాజకీయ జూదరి
- ఆయనకు కుట్రలు, కుతంత్రాలే తెలుసు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆత్మప్రభోదానుసారం నడుచుకోవాలి
- ఇది మాకు రెఫరెండమే..ప్రజల ఆశీర్వాదం దక్కింది
- అసెంబ్లీ ఎన్నికల కంటే ఓట్ల శాతం పెరిగింది
- రాహుల్‌గాంధీ పాదయాత్రతో దేశమంతటా మెరుగైన ఫలితాలు
- మోడీ గ్యారంటీలకు కాలం చెల్లింది..ఆయన తప్పుకోవాలి
- చంద్రబాబు ఆహ్వానిస్తే ప్రమాణస్వీకారానికి వెళ్తా : సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్:

తెలంగాణలో బీజేపీ అభ్యర్థులను గెలిపించడానికి బీఆర్ఎస్ నాయకులు ఆత్మబలిదానం, అవయవదానం చేశారని రాష్ట్ర ముఖ్యమంత్రి, టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఈ ఎన్నికలు తమ పాలనకు రెఫరెండమ్ అని చెప్పామనీ, ఆ మాట మీద నిలబడి ఉన్నామని వ్యాఖ్యానించారు. అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే పార్లమెంట్ ఎన్నికల్లో తమ పార్టీకి ఓట్ షేరింగ్ పెరిగిందన్నారు. ఇచ్చిన మాట మేరకు వంద రోజుల్లో ఐదు గ్యారెంటీలను అమలు చేయడంతో ప్రజలు 1.5 శాతం ఎక్కువ ఓట్లను వేసి ఆశీర్వదించారని తెలిపారు. 150 రోజుల పాదయాత్ర, ప్రజాస్వామిక వాదులను ఒక్కటి చేయడం, ఇండియా కూటమిని సమన్వయం చేసుకుని ముందుకు సాగడం లాంటి విషయాల్లో రాహుల్‌గాంధీ సక్సెస్ అయ్యారన్నారు. మోడీ గ్యారంటీకి కాలం చెల్లిందనీ, ఎన్డీఏ కూటమి నుంచి ఆయన తిరిగి ప్రధాని పదవి చేపట్టొద్దని హితవుపలికారు. బుధవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ నుంచి 64 మంది ఎమ్మెల్యేలు, తమ మిత్రపక్షం సీపీఐ నుంచి ఒక ఎమ్మెల్యే గెలుపొందారనీ, అప్పుడు 39.5 శాతం ఓట్లు దక్కాయని చెప్పారు. ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల్లో 41 శాతం ఓట్లతో 8 ఎంపీ సీట్లు గెలిచామనీ, ఆ రకంగా 1.5 శాతం మేర ఓట్లు పెరిగాయని చెప్పారు. అదే సమయంలో కొత్తగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే స్థానాన్ని దక్కించుకున్నామన్నారు. 2019లో మూడు ఎంపీలుండగా ప్రస్తుతం ఆ సంఖ్య 8కి పెరిగిందని చెప్పారు. తమ ఎమ్మెల్యేలు గెలిచిన స్థానాల్లో ఈ ఎన్నికల్లోనూ మెజార్టీ దక్కిందని గుర్తుచేశారు. బీజేపీ గెలిచిన 8 పార్లమెంట్ స్థానాల్లో బీఆర్ఎస్ ఏడు చోట్ల డిపాజిట్లను కోల్పోయిందనీ, అది క్రాస్ ఓటింగ్ వల్లనే జరిగిందని విమర్శించారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభం నుంచీ తాను ఈ విషయాన్ని నొక్కి చెబుతూనే ఉన్నాననీ, ఫలితాల్లో అది స్పష్టంగా వెల్లడైందని తెలిపారు. టీఆర్ఎస్ ఏర్పడినప్పటి నుంచి లోక్‌సభలో ఆ పార్టీ ఎంపీలు లేకపోవడం ఇదే తొలిసారన్నారు. హరీశ్‌రావు ప్రాతినిధ్యం వహిస్తున్న సిద్దిపేట నియోజకవర్గంలో ఆ పార్టీ అభ్యర్థికి ప్రతిసారీ 30 వేల నుంచి నుంచి లక్ష ఓట్ల వరకు మెజార్టీ దక్కేదనీ, ప్రస్తుత ఎన్నికల్లో మాత్రం అక్కడ బీఆర్ఎస్ లీడ్ కేవలం 2,500 మాత్రమేనని తెలిపారు. దీన్నిబట్టే బీజేపీకి ఎంత క్రాస్ ఓటింగ్ జరిగిందో అర్థం చేసుకోవచ్చునన్నారు. అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే బీజేపీ 22 శాతం అధిక ఓట్లను దక్కించుకుని 8 ఎంపీ స్థానాలను దక్కించుకున్నదనీ, అదే సమయంలో బీఆర్ఎస్ 22 శాతం ఓట్లను కోల్పోయిందని వివరించారు.

బీఆర్ఎస్ తెలంగాణలో తాను చస్తూ బీజేపీని గెలిపించేందుకు కృషి చేసిందని విమర్శించారు. బీఆర్ఎస్‌కు 39 మంది ఎమ్మెల్యేలుంటే కేవలం కేటీఆర్, కేసీఆర్, హరీశ్‌రావు నియోజకవర్గాల్లోనే ఆ పార్టీ ఎంపీ అభ్యర్థులకు మెజార్టీ వచ్చిందనీ, అదీ స్వల్పమేనని చెప్పారు. ఆ ముగ్గురూ ఆత్మగౌరవాన్ని బీజేపీకి తాకట్టు పెట్టారని విమర్శించారు. బీఆర్ఎస్ రాజకీయ అరాచకత్వాన్ని ప్రజాస్వామికవాదులు గమనించాలని కోరారు. బీజేపీని గెలిపించడానికి కేసీఆర్ ఆత్మార్పణం చేసుకున్నారనీ, చివరకు బూడిదే మిగిలిందని దెప్పిపొడిచారు. ఇప్పటికైనా వారు వ్యవహార శైలిని మార్చుకోవాలని సూచించారు. కుటుంబాన్ని, అక్రమాస్తులను కాపాడుకోవడానికి కేసీఆర్ చేస్తున్న పనులను ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఇదే ధోరణి కొనసాగితే ఉనికి, మనుగడ లేకుండా బీఆర్ఎస్ కాలగర్భంలో కలిసిపోతుందని జోస్యం చెప్పారు. 2014లో బీజేపీ ఎన్నికల ప్రచారంలో పదిమంది కీలక నేతల ఫొటోలు పెట్టుకుని ప్రచారం చేస్తే 2024 వచ్చేసరికి ఏకవ్యక్తిస్వామ్యం పెరిగిందనీ, మోడీ గ్యారంటీ పేరుతో ఎన్నికలకు వెళ్లి బోర్లా పడ్డారని విమర్శించారు. మోడీ గ్యారెంటీని ప్రజలు తిరస్కరించడంతో ఆ పార్టీ ఎంపీల సంఖ్య 303 సీట్ల నుంచి 240కి పడిపోయిందన్నారు. ఇండియా, ఎన్డీయే కూటముల మధ్య ఓటు షేరింగ్‌లో ఒకశాతమే తేడా ఉందనీ, ఎన్డీయేకు పోటాపోటీగా సీట్లు సాధించామని తెలిపారు. ప్రజలు తిరస్కరించిన నేపథ్యంలో మోడీ ప్రధాని బాధ్యతలు చేపట్టవద్దనీ, ఎన్డీయే కూటమి నుంచి ఎవరిరైనా ఎన్నుకుంటే మేలని చెప్పారు. వ్యక్తి పూజను మాని ప్రజాస్వామ్యయుతంగా ముందుకెళ్లాలని బీజేపీ నేతలకు సూచించారు. ఎంపీ ఎన్నికల్లో ప్రజా తీర్పును గౌరవిస్తామనీ, గెలుపోటములకు బాధ్యత తనదేనని నొక్కిచెప్పారు. కేసీఆర్ రాజకీయ జూదగాడనీ, అతను ఉన్నంత కాలం కుట్రలు, కుతంత్రాలు చేస్తూనే ఉంటారని విమర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆత్మప్రభోదానుసారంగా నడుచుకోవాలని కోరారు. మహారాష్ట్రలో శివసేన, ఎన్సీపీలను చీల్చి అధికారం చేపట్టామని భుజాలు తడుముకున్న బీజేపీకి తాజా ఎంపీ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. తెలంగాణలోనూ ఆ ప్రయత్నం చేసే అవకాశముందన్నారు.

చంద్రబాబు నాయుడు ఆహ్వానిస్తే వెళ్తా : సీఎం

చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారానికి ఆహ్వానిస్తే వెళ్తానని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. ఇక నుంచి హైదరాబాద్ ఒక్క తెలంగాణకే రాజధాని అన్నారు. రాష్ట్ర విభజన సమస్యలు, మిగతా ఆస్తులు, నీటిపంపకాలు, తదితరాలను ఏపీ ప్రభుత్వంతో సామరస్యపూర్వకంగా పరిష్కరించుకుంటామని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఎవరితోనైనా చర్చిస్తామన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇచ్చే విషయంపై ఇప్పటికీ కాంగ్రెస్ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.డిసెంబర్ 9న తెలంగాణ తల్లి ఉత్సవాలు

రాష్ట్రంలో ఇకపై ఏటా డిసెంబర్ తొమ్మిదో తేదీన తెలంగాణ తల్లి ఉత్సవాలు నిర్వహిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆ రోజు సచివాలయంతో పాటు అన్ని కార్యాలయాల్లోనూ ఉత్సవాలు నిర్వహిస్తామని చెప్పారు. డిసెంబర్ 9న తెలంగాణ విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని చెప్పారు. ఈసారి ఉత్సవాలకు కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీని ఆహ్వానించే అంశాన్ని పరిశీలిస్తున్నామని తెలిపారు.

## ప్రతి రైతు భూసార పరీక్షలు చేసుకోవాలి



**ఎఫ్ పి సి ఎల్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు**

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 05/06

హన్మకొండ జిల్లా శాయంపేట మండలంలోని కోప్పుల గ్రామంలో భూసార పరీక్షల గురించి ప్రజ్వల్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెని %ఖీూజూ% ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రజ్వల్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ యొక్క ఫీల్డ్ ఫెసిలిటేటర్ మోటే మనోహర్రావు మాట్లాడుతూ రైతులు వేసవికాలంలో భూసార పరీక్షలకు అనుకూలం కావున సంస్థ వారు రైతుల వద్దకు వచ్చి శాంపిల్స్ తీసుకొని పరీక్షలు చేసి మళ్లీ రైతులకు సూచనలు చేయడం జరుగుతుంది ఈ భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వేయటం వలన రైతులకు పెట్టుబడి ఖర్చు తగ్గుతుంది పర్యావరణానికి మేలు జరుగుతుంది అని చెప్పారు రైతులు భూమిలో సేంద్రియ కర్బనం తక్కువగా ఉన్నందున భూసార అభివృద్ధి కొరకు చెరువు మట్టి పశువుల పెంట పశువుల మందలు వర్మిక%శీ%పోస్ట్ సిటీ కంపోస్టు వేసుకోవాలని ప్రజ్వల్ ద్వారా ప్రాజెక్ట్ రైతులకు అందించడం జరుగుతుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో కొప్పుల గ్రామ డైరెక్టర్ అడిదల శ్రీనివాస్ రెడ్డి, గుండారపు రవీందర్, మామిడి రవి, పసుల బాబు ఈగరి భద్రయ్య, అదేవిధంగా క్షేత్ర సిబ్బంది ఎస్.కె గౌస్ ,దొడ్డిపాక రవిచందర్ ,సునీల్, తిరుపతి ప్రశాంత్,రాంబాబు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ ముగిసింది ఇక ఉద్యమకారులకు. ఇచ్చిన హామీని.నిలబెట్టుకోవాలి.

**-రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్.**

హైదరాబాద్ జూన్ 5 ప్రజా గొంతుక ప్రతినిధి



కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల కోడ్. ముగిసినందున.

వెంటనే తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీ. 250 గజాల ఇంటి స్థలంతో పాటు 25 వేల రూపాయల పెన్షన్ మిగతా రాయితీలు కల్పించి పక్క రాష్ట్రం ఝూర?ండ్లో ఉద్యమకారులను గుర్తించి గౌరవ వేతనం ఇస్తూ గౌరవిస్తున్నట్లుగానే మన రాష్ట్రంలో కూడా వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్. డిమాండ్ చేశారు గత ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించలేదని అందుకే ఆ ప్రభుత్వాన్ని బండకేసి కొట్టామని ఉద్యమకారుల ఉసురు తగిలి పోయిందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం గా వెంటనే హామీ. నిలబెట్టుకోవాలని ఆయన అన్నారు.

## నీట్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థి





ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

మంగళవారం ప్రకటించిన నీట్ పరీక్ష ఫలితాల్లో రాయికల్ మండలంలోని వీరాపూర్ గ్రామానికి చెందిన చెదలి హరీష్ బాబు అనే విద్యార్థి ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. నీట్ పరీక్షలో 720 మార్కులకు గాను 523 మార్కులు సాధించి ఆలిండియా స్థాయిలో176284 వ ర్యాంక్,ఓబీసీ కేటగిరీలో83637 వ ర్యాంక్ సాధించాడు. నీట్ (నేషనల్ ఎలిజిబిలిటీ ఎంట్రన్స్ టెస్ట్)లో ఉత్తమ ర్యాంక్ సాధించడంతో కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయనను గ్రామస్తులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## వాటిని కత్తిరిస్తే ఇబ్బందులు తప్పవు..

**అమ్రాబాద్ పంచాయతీ సెక్రెటరీ మల్లేష్**





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- 'ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి' అని అమ్రాబాద్ పంచాయతీ సెక్రెటరీ మల్లేష్ ప్రజలకు కీలక సూచనలు చేశారు. రాబోయే తరాన్ని పుట్టబోయే పిల్లల్ని ఆరోగ్యంగా రక్షించుకోవాలన్నా.మనం పీల్చే శ్వాస స్వచ్ఛంగా రావాలన్నా ప్రతి పౌరుడు విధిగా మొక్కలు నాటి వృక్షంగా మారే విధంగా పెంచే బాధ్యత తీసుకోవాలని పేర్కొన్నారు. రాబోయే సమాజాన్ని కాపాడడంలో మనమంతా భాగస్వామ్యం కావాలన్నారు. పిల్లలకు ప్రతి రోజూ మొక్కలకు నీళ్ళు పోసే విధంగా అలవాటు చేయాలని వెల్లడించారు. మనం మన పర్యావరణాన్ని రక్షించుకుంటే ఆ పర్యావరణం మనల్ని రక్షిస్తుందని తెలిపారు. పర్యావరణాన్ని చెడగొట్టే విధంగా చెట్లు కత్తిరించడం మొక్కలు నాటకపోవడం ప్లాస్టిక్ వాడడం వల్ల ఇబ్బంది తలెత్తే అవకాశం ఉంటుందని వెల్లడించారు. ఇప్పటికే కాలుష్యం పెరిగి క్యాన్సర్ వ్యాధిగ్రస్తులు సంఖ్య పెరిగి మరణాల సంఖ్య పర్యావరణం కారణంగా పెరుగుతుందని చెప్పుకొచ్చారు. తెలంగాణ ప్రతి బిడ్డా ఈ రాష్ట్రాన్ని,మన అమ్రాబాద్ ను పచ్చదనంతో నింపి పర్యావరణాన్ని రక్షించుకొని కాలుష్యరహిత మండలంగా తీర్చిదిద్దుకుందామని ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేస్తున్నానని అమ్రాబాద్ పంచాయతీ సెక్రెటరీ మల్లేష్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ అనిల్, వెటర్నరీ డిపార్ట్మెంట్ సిబ్బంది నిర్మల,ఈజీఎస్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

**-అందరు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి**

ప్రజా గొంతుక న్యూస్/రామగుండం:





సైబర్ నేరాల టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేయాలి లేదా %ష్ట్రజూం://ఎఎవతీఎతీఅఎవ.స్త్రశీజ.ఱఅ%/ ద్వారా కూడా ఫిర్యాదు చేయలని

ఏసిపి వెంకటరమణ అన్నారు.

ప్రతి నెల మొదటి బుధవారం సైబర్ జాగరుకత దివాస్ ను పురస్కరించుకుని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఆదేశాల ప్రకారం బుదవారం రోజున

సైబర్ క్రైమ్ డిసిపి వెంకటరమణ, ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఆర్జీ వన్ పరిధిలోని ఒసిపి 5 మైన్ వద్ద ఏర్పాటు చేసిన సైబర్ నేరాలపై సింగరేణి కార్మికులకు అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఏసీపి మాట్లాడుతూ,సాదారణగా ప్రజలు అత్యాశ, అమాయకత్వం వలన సైబర్ నేరాలకు గురి అవుతున్నారని అనారు. ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరగాళ్ళు ఎన్నో రకాలుగా అమాయక ప్రజల నగదును దోచుకుంటున్నారని, సైబర్ నేరాల బారిన పడే వారి సంఖ్య పెరుగుతుందని అన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ప్రతి జిల్లాలో సైబర్ నేరాలను నియంత్రించేందుకు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని అన్నారు.మహిళలను ఎరచూపి వీడియో కాల్స్ ద్వారా బ్లాక్ మెయిల్ చేస్తూ డబ్బులు దోచుకుంటున్నారని ఇలాంటి వాటిపై వ్యక్తిగతంగా అప్రమత్తంగా ఉండాలని వారు తెలిపారు. ఈ మధ్యకాలంలో పిల్లలు, యువత ఆన్లైన్ యాప్ ల ద్వారా లోన్లు తీసుకొని ఆ డబ్బులతో రమ్మీ గేమ్, ఇతర ఆన్లైన్ గేమ్స్ ఆడుతూ మోసపోతూ ప్రాణాలు తీసుకుంటున్నారని,మీ పిల్లలు మోసపోకుండా తగిన జాగ్రత్తలు తల్లిదండ్రులు తీసుకోవాలని, వారి ప్రవర్తన ,మొబైల్ ఉపయోగం పై పర్యవేక్షణ ఉండాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రతి ఒక్కరు తమ బంధువులు, స్నేహితులు అప్రమత్తంగా ఉండేలా అవగాహన కల్పిస్తూ బాధ్యతగా మెలగాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో సెల్ ఫోన్ వలన ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో, అన్ని అనర్థాలు కూడా జరుగుతున్నాయని, సెల్ ఫోన్ వినియోగం పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. కష్టపడి సంపాదించుకున్న డబ్బును ఎవరో తెలియని నేరస్థుడు సాంకేతికతను, ప్రజల అమాయకత్వాన్ని ఉపయోగించుకొని సైబర్ నేరగాళ్ల రూపంలో దోచుకుంటున్నారని అన్నారు. ప్రజలందరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగియుండి మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఏదైనా సైబర్ నేరగాని చేతిలో మోసపోయిన వెంటనే 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ కి లేదా %ష్ట్రజూం://ఎఎవతీఎతీఅఎవ.స్త్రశీజ.ఱఅ%/ ద్వారా ఫిర్యాదు చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీ బ్యూరో డి.ఎస్.పి. వెంకటరమణ, ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి, కానిస్టేబుల్ కుమార్, శ్రారీనివాస్, డిజి ఎం రామస్వామి మేనేజర్ అనిల్, సేఫ్టీ అధికారి పొనుగోటి శ్రీనివాస్ సింగరేణి కార్మికులు అధికారులు పాల్గొన్నారు.

### నరేంద్ర మోడీ రాజీనామా చేసి..

# మళ్లీ ప్రధానమంత్రి పదవి చేపట్టకూడదు

**- తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు, కె.ఎల్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కేతిరెడ్డి శకుంతలారెడ్డి**



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

నరేంద్ర మోడీ రాజీనామా చేసి.. మళ్లీ ప్రధానమంత్రి పదవి చేపట్టకూడదని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు, కె.ఎల్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కేతిరెడ్డి శకుంతలారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎందుకంటే మోడీని చూపించే బీజేపీ వాళ్లు ఓట్లు అడిగారని అన్నారు.జనం మోడీని తిరస్కరించారు కాబట్టి ఆయన ప్రధానమంత్రి పదవిని చేపట్టకూడదని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్కు సంతోషకరమైన ఫలితాలు వచ్చాయని, రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర ద్వారా దేశవ్యాప్తంగా ప్రజాస్వామికవాదులను ఏకం చేశారని పేర్కొన్నారు. 2023 శాసనసభ ఎన్నికల్లో 39.5 శాతం ఓట్లతో ప్రజా పాలనకు ప్రజలు ఆమోదం తెలిపారని, వందరోజుల్లో 5 గ్యారంటీలను అమలు చేసి పార్లమెంట్ ఎన్నికల బరిలో దిగామని వెల్లడించారు. ఈ ఎన్నికలు మా వంద రోజుల ప్రజా పాలనకు రెఫరెండం అని ముందే స్పష్టంగా చెప్పామన్నారు. 17 పార్లమెంట్ స్థానాల్లో 8 స్థానాలు కాంగ్రెస్ కైవసం చేసుకుందని, ఈ ఎన్నికల్లో 41శాతం ఓట్లు కాంగ్రెస్కు వచ్చాయని, అసెంబ్లీ ఎన్నికల్లో మాకు 39.5శాతం ఓట్లు వచ్చాయని అన్నారు. మా ఓట్ల శాతం పెరిగిందని, మా పరిపాలనపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఈ ఫలితాలతో అర్థమవుతోంది.. కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో గెలిపించి ప్రజలు మాకు మరో సీటు అదనంగా ఇచ్చారని తెలిపారు. 2019లో బీజేపీ 4 గెలిస్తే.. ఈ ఎన్నికల్లో 8 స్థానాలు అసెంబ్లీ ఎన్నికల్లో 20శాతం ఉన్న ఓట్ల శాతం ఈ ఎన్నికల్లో 35శాతానికి పెరిగాయని వెల్లడించారు. బీజేపీని గెలిపించేందుకు బీఆర్ఎస్ నాయకులు ఆత్మ బలిదానం చేసుకుని అవయవదానం చేశారని, బీజేపీ గెలిచిన స్థానాల్లో బీఆర్ఎస్ 7 సీట్లలో డిపాజిట్లు కోల్పోయిందని, ఈ పార్లమెంట్ ఎన్నికల్లో సిద్ధిపేటలో హరీష్ తమ ఓట్లను పూర్తిగా బీజేపీకి బదిలీ చేశారన్నారు. రఘునందన్ రావుకు ఓట్లను బదిలీ చేసి మెదక్ పార్లమెంట్ స్థానంలో బలహీన వర్గాల బిడ్డను ఓడించారని పేర్కొన్నారు. వెంకట్ రామ్ రెడ్డిని నమ్మించి మోసం చేసి మరీ కేసీఆర్ బీజేపీని గెలిపించారు. అసెంబ్లీ ఎన్నికల్లో 37.5 శాతం ఓట్లు పొందిన బీఆర్ఎస్ ఈ ఎన్నికల్లో 16.5 శాతానికి పడిపోయింది. 2023లో 13శాతం ఓట్లున్న బీజేపీకి.. ఈ ఎన్నికల్లో 35.5 శాతంకు ఓట్లు పెరిగాయి అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఆత్మ గౌరవాన్ని కేసీఆర్, కేటీఆర్, హరీష్ బీజేపీకి తాకట్టు పెట్టారన్నారు. పూర్తిగా ఓట్లను బదలాయించి కేసీఆర్ రాజకీయ ఆరాచకానికి పాల్పడ్డారని, రాష్ట్రంలో తనంతట తానే అంతర్ధానం అయ్యి బీజేపీకి కేసీఆర్ మద్దతుగా నిలిచారని పేర్కొన్నారు. బూడిదైన బీఆర్ఎస్ మళ్లీ పుట్టేది లేదని ధీమా వ్యక్తం చేశారు. వందరోజుల్లోనే మాపై ఆరోపణలు చేసిన బీఆర్ఎస్ కు ప్రజలు బుద్ధి చెప్పారని పేర్కొన్నారు. కుట్రపూరితంగా వ్యవహరించిన బీఆర్ఎస్ ను ప్రజలు తిరస్కరించారని, ఇప్పటికైనా వ్యవహార శైలి మార్చుకోవాలని బీఆరెస్ కు సూచన చేస్తున్నానని వెల్లడించారు. హరీష్.. ఆత్మాహుతి దళాలుగా మారి కాంగ్రెస్ ను దెబ్బతీయాలనుకుంటే చివరికి కనుమరుగై కాలగర్భంలో కలిసిపోతారని తెలిపారు. మోడీ గ్యారెంటీ పేరుతో బీజేపీ నేతలు ఈ ఎన్నికల్లో ప్రజల్లోకి వెళ్లారు. బీజేపీ 303 సీట్ల నుంచి 243కి పడిపోయిందని అన్నారు. మోదీ గ్యారెంటీకి వారంటీ చెల్లిపోయిందని ప్రజలు తీర్పు ఇచ్చారని తెలిపారు.

దేశ ప్రజలు మోడీని తిరస్కరించారని, తక్షణమే మోడీ ప్రధాని పదవికి రాజీనామా చేయాలని, ప్రజల తిరస్కరణకు గురైన మోదీ మళ్లీ ప్రధాని పదవి చేపట్టకూడదని అన్నారు. విలువలు కలిగిన నాయకుడిగా హుందాగా తప్పుకుంటే మోడీకి గౌరవం ఉంటుందన్నారు. ఇప్పటికైనా బీజేపీ అప్రజాస్వామిక తీరును మార్చుకోవాలన్నారు. ఇప్పటివరకు 18 గంటలే పనిచేసాం. ఇకనుంచి మరో రెండు గంటలు ఎక్కువ పనిచేస్తామని తెలిపారు. రాష్ట్రంలో గెలుపు, ఓటములకు పూర్తి బాధ్యత నాదే.. వచ్చిన ఫలితాలు ఉగాది పచ్చడిలాంటివి.. కేసీఆర్ బీజేపీ తో బేరసారాలు చేస్తున్నాడు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమ ఆత్మ ప్రభోదానుసారం వ్యవహరించాలి. కేసీఆర్ ఒక రాజకీయ జూదగాడు. ఆయన ఉన్నంత కాలం కుట్రలు కుతంత్రాలు కొనసాగుతూనే ఉంటాయి. కేసీఆర్ అత్యంత అవినీతి పరుడు అన్న బీజేపీ బీఆర్ఎస్ ఎలా జతకడుతుందో చూడాలి.

## చామల కిరణ్ కుమార్ రెడ్డి విజయం.పట్ల హర్షం

**సీనియర్ నాయకులు కీసర్ల మహేందర్ రెడ్డి**



భువనగిరి జూన్.5 ప్రజా గొంతుక ప్రతినిధి

భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్. పార్టీ అభ్యర్థిగా. చామల. కిరణ్ కుమార్ రెడ్డి విజయం సాధించడం పట్ల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కీసర్ల మహేందర్ రెడ్డి హర్షం. వ్యక్తం చేశారు. భువనగిరి ప్రజలు అభివృద్ధివైపు చూస్తారని భువనగిరి కోట కాంగ్రెస్ అడ్డా అని ఆయన అన్నారు భువనగిరి ప్రజలందరికీ. కృతజ్ఞతలు తెలిపారు..

## ఏపీ లో కూటమి విజయం తో జనసేన శ్రేణుల సంబరాలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం గుంపెన గూడెం జనసేన అభిమానుల ఆధ్వర్యంలోజై పవన్ కళ్యాణ్ జై జనసేన నినాదాలతో హోరెత్తింది ఆంధ్రప్రదేశ్ లో టిడిపి జనసేన బిజెపి కూటమి విజయదుందుభి మోగించడంతో తెలంగాణలో జనసేన శ్రేణులు పెద్ద ఎత్తున ఒక్కసారిగా సంబరాలు మిన్నంటాయి.వీరికి టిడిపి శ్రేణులు జత కలిసాయి.బాణాసంచా కాల్చి కేక్ కట్ చేసి స్వీట్లు అభిమానులకు పంచిపెట్టారు.గ్లాస్ ఎత్తి పట్టుకొని జై జనసేన అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కజ్జం.చక్రపాణి కొప్పుల ప్రసాద్ యాదవ్. వై.రాంబాబు. ఎం.నాగరాజు. ఎం.వీర్రాజు. పి.పాపారావు.ఏం.సత్తిబాబు. బి.శివ. బి.సత్య. పి.సంతోష్. డి.మహేష్.పి.శివ , జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## బలరాం నాయక్ విజయానికి సహకరించిన కార్యకర్తలకు కృతజ్ఞతలు.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ 3,49,165 ఓట్ల మెజారిటీతో భారీ విజయం సాధించిన సందర్భంగా

టిపిసిసి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్,భద్రాచలం నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు చీమలమర్రి మురళీకృష్ణ హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే భద్రాచలం నియోజకవర్గ వ్యాప్తంగామానుకోటపై కాంగ్రెస్ జండా ఎగరవేయడంలో బలరాం నాయక్ విజయాన్ని అందించడంలో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకి ప్రత్యేక కృతజ్ఞతలు.ఓటు వేసిన మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలందరికీ ధన్యవాదాలుతెలుపుకున్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పొరిక బలరాం నాయక్ అత్యధిక మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా చర్ల కేంద్రంలో కాంగ్రెస్ కార్యాలయంలో మండల అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారు రామకృష్ణ,గండేపూడి భాస్కర్ రావు ,టపాసులు కాల్చి. స్వీటు పంచిపెట్టి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ గెలుపు కోసం పనిచేసిన ప్రతి ఒక్క నాయకులకి,కార్యకర్తలకి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గండేపూడి సతీష్ ,విజయ నాయుడు,ఆవుల శ్రీనువాసు రావు,కోటేరు ప్రసాద్ రెడ్డి, పుప్పాల వెంకట రమణ,బండి వేణు, బసవయ్య,కాంగ్రెస్ పార్టీ మండలమహిళా అధ్యక్షురాలు మడకం పద్మజ, ప్రసాద్, ఇరప శ్రీను,యాలం రమేష్, తాటి రామకృష్ణ,జగన్,తాండవ నాయుడు,బొల్ల వినోద్,ఈశ్వర్,లోహిత్,ఇందల బుచ్చిబాబు,వెంకట్,మనోహర్, సత్తిబాబు,రాజా,పవన్,రాము, నాగరాజు,పటేల్ వెంకటేశ్వర్లు,తోట మల్ల వరప్రసాద్,సుందర్ సురేష్, మణికంత, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదివాసి గిరిజనులు ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి.ఐ.టి.డి.ఐ.పిఓ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం ఆదివాసి గిరిజన గ్రామాలలో అక్కడక్కడ వర్షాలు పడుతున్నందున ఇంటిపరిసరాలలో,వీధులలో వర్షపు నీరు నిలువ ఉన్నచోట దోమలు వృద్ధి చెంది దోమ కాటు వలన మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున నీరు నిల్వ ఉండకుండా గిరిజన కుటుంబాలు తగిన జాగ్రత్తలు తీసుకోని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా వైద్య సిబ్బంది అవగాహన కల్పిస్తూ ఉండాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామాలలో ప్రతి ఇంటిలోపల దోమల మందు చల్లే సమయంలో సంబంధిత సిబ్బంది గిరిజనులకు అవగాహన కల్పించి దోమలు వ్యాప్తి చెందకుండా దోమల మందు పిచికారి చేయాలని,అందుకు గిరిజన ప్రజలు సిబ్బందికి సహకరించాలని అన్నారు.టైఫాయిడ్, మలేరియా వంటి వ్యాధులు వచ్చినవారు ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్ళినట్లయితే అధిక ఫీజులు వసూలు చేసే అవకాశం ఉన్నందున,వ్యాధులు ప్రబలిన గ్రామాల యొక్క సమాచారం వైద్య శాఖ వారికి అందించినట్లయితే వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్యం అందిస్తారని అన్నారు.అలాగే సురక్షితమైన మంచినీళ్లు అందే విధంగా చర్యలు చేపట్టాలని,ఆశ వర్కర్ ఏఎన్ఎం ద్వారా డెంగ్యూ,మలేరియా,చికెన్ గున్యా, బోదకాలు నీటి కలుషితం వల్ల కలరా,డయేరియా నీళ్ల విరోచనాల వంటి వ్యాధులపై గిరిజన కుటుంబాలకు ఇంటింటికి అవగాహన కల్పించాలని,వీధులలో ఏర్పాటు చేసిన తోపుడు బండ్లపై ఆహార పదార్థాలు.తినడం వల్ల టైఫాయిడ్, మలేరియా,పచ్చకామెర్లు తదితర వ్యాధులు ప్రబలుతాయని, దాబాల్లో మాంసాహారం,కుళ్ళిన.నాసిరకమైన ఆహార పదార్థాల జోలికి వెళ్లకుండా వైద్య సిబ్బంది గిరిజనులకు తెలియజేయాలని ఆయన అన్నారు.

## ఉత్కంఠ పోరులో బిజెపి హవా

చేవెళ్ల గడ్డపై ఎగిరినా బిజెపి జెండా

భారీ మెజారిటీతో చేవెళ్ల ఎంపీ గా గెల్పొందిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి

మండల బిజెపి పార్టీ అధ్యక్షులు బందయ్య



ప్రజాగొంతుక,చౌడాపూర్:

మంగళవారం రోజున చౌడపూర్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు బందయ్య ఓ ప్రకటనలో మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ గా కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేసిన,కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించిన ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్తకు,ప్రజలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు అని అన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో స్థానిక పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్మశాన వాటికలో మొక్కలు నాటుతూ పర్యావరణ పరిరక్షణకు అందరు మొక్కలు నాటాలని అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవంను పురస్కరించుకొని పర్యావరణం పచ్చదనంగా ఉంటేనే మానవ మనుగడ సాధ్యమవుతుందని అన్నారు. మొక్కలు నాటి పెంచితేనే పర్యావరణ పరిరక్షణ జరుగుతుందన్నారు.ఇందుకు ప్రతి ఒక్కరు బాధ్యతంగా మొక్కలు నాటి పెంచాలని పిలుపునిచ్చారు.

## పరిగి అనాధ ఆశ్రమంలో గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షుడు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ జన్మదిన వేడుకలు



ప్రజా గొంతుక ,పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)

పరిగి నియోజకవర్గ ,పరిగి పట్టణ కేంద్రంలోని అనాధ ఆశ్రమంలో గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రాథోడ్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ పుట్టినరోజు సందర్భంగా ఇలా ఆశ్రమంలో చేసుకోవడం చాలా ఆనందకరంగా ఉందని భగవంతుడి ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని అనాధ ఆశ్రమంలో పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి పుట్టినరోజును జరుపుకున్నారు. వారితో పాటు ఈ కార్యక్రమంలో టి20 న్యూస్ ఛానల్ రఫీ బాయ్, రమేష్, గిరిజన విద్యార్థి సంఘం నాయకులు శ్రీనివాస్ నాయక్, సందీప్ నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.

## సదరం శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి




జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్

ప్రజా గొంతుక న్యూస్, మంచిర్యాల టౌన్:

జిల్లాలో ఈ నెల 18 నుండి నిర్వహించనున్న సదరం శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్ ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాంగ ధృవీకరణ పత్రం పొందేందుకు మీ-సేవలో స్లాట్ బుక్ చేసుకొని నిర్ణీత తేదీలలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులను సంప్రదించి నూతన దివ్యాంగ ధృవీకరణ పత్రం, గతంలో పొందిన ధృవీకరణ పత్రం కాలపరిమితి ముగిసిన వారు పున:రుద్ధరణ చేసుకోవచ్చని తెలిపారు. ఈ నెల 13న శారీరక వికలాంగులు-ఆర్థో (50), 19న మానసిక వికలాంగులు (50), 21న కంటిచూపు (30), 25న మూగ, చెవుడు (50) అభ్యర్థులకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఈ నెల 7వ తేదీన ఉదయం 10 గం?లకు స్లాట్ ఓపెన్ చేయడం జరుగుతుందని తెలిపారు. అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## మదర్ థెరిస్సా సేవా సదనం నందు అన్న వితరణ



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

మధిర మండలం మాటూరు పేట వాస్తవ్యులు మగతా అన్నపూర్ణమ్మ జ్ఞాపకార్థము వారి కుమారుడు మగతా శ్రీనివాస రావు వారి కుటుంబ సభ్యులు మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రం నందు అన్న వితరణ చేసినారు.

మగతా అన్నపూర్ణమ్మ మీ పవిత్ర ఆత్మకు విశ్రాంతి కలగాలని మానసిక దివ్యాంగ పిల్లల తరపున దేవుని ప్రార్థిస్తున్నాము.మగతా శ్రీనివాసరావు మీ అమ్మగారిని జ్ఞాపకం చేసుకుంటూ వారి పేరు మీద అన్న వితరణ చేసినందుకు మీకు హృదయపూర్వక ధన్యవాదాలు కృతజ్ఞతలు.మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రము, మధిర. 8328226423.

## ఘనంగా సిఆర్పిఎఫ్ 81 బెటాలియన్ 39వ ఆవిర్భావ వేడుకలు.



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలోని సత్యనారాయణపురం లో ఉన్న సి ఆర్పిఎఫ్ 81 బెటాలియన్ క్యాంపు ప్రాంగణంలో మంగళవారం 39వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. దేశం కోసం అమరులైన 81 బెటాలియన్ లోని వీర జవాన్లను స్మరించుకొని నివాళులర్పించారు.ఈ సందర్భంగా బెటాలియన్ కమాండెంట్ మనీష్ కుమార్ మీనా సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ సీఆర్పీఎఫ్ 81 బెటాలియన్ 4 జూన్ 1985 న మొకమా ఘాట్, బీహార్లో స్థాపించబడిందని తెలిపారు. నాటి నుండి బెటాలియన్ దేశంలోని అంతర్గత భద్రత మరియు శాంతిని కాపాడడం కోసం భారతదేశంలోని వివిధ మారుమూల సవాలు ప్రాంతంలో నిరంతరం సేవలందించడం జరిగిందన్నారు. బెటాలియన్ లోని ప్రతి సైనికుడు భవిష్యత్తులో కూడా దేశానికి సేవ చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

## బ్రిడ్జ్ కు మరమత్తు చేసి కాపాడండి



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

నారాయపురం మండలం గుడిమల్కాపురం స్మశాన వాటికల దగ్గర ఉన్న బ్రిడ్జ్ రాను రాను వర్షాలకు శిథిలావస్థకు చేరుతుంది. ఈ వర్షాకాలం పూర్తిగా స్టార్ట్ అవ్వకముందుకే ఈ బ్రిడ్జిని కొంచెం మరమ్మతులు చేయించి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చేయగలరని నారాయణపురం మండల ప్రజలు అధికారులని మరియు రాజకీయ నాయకులను బ్రిడ్జ్ కు మరమత్తులు చేయించాలని కోరుతున్నారు. ఈ బ్రిడ్జి దాటితేనే మండల ప్రజలు నేషనల్ హైవే 65 నీ చేరుకోగలరని,ప్రజలు ఎటు వెళ్ళాల న్నా ఈ దారే నుండే వెళ్ళాలి కాబట్టి బ్రిడ్జ్ కు మరమత్తులు చేయించగలరనీ మండల ప్రజలు కోరుతున్నారు.

## నీట్ ఎక్సమ్ లో సీటు సాధించిన దర్శి శ్రావ్య శ్రీ



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

గత నెలలో జరిగిన నీట్ పరీక్షలో మధిర మండలం వంగవీడు గ్రామానికి చెందిన దర్శి పాపారావు - రాజేశ్వరి దంపతుల కుమార్తె దర్శి శ్రావ్య శ్రీ ఆల్ ఇండియా నీట్ పరీక్షలో 400 మార్కులు సాధించి జాతీయస్థాయి కేటగిరి ర్యాంకులో 35282 ర్యాంక్ సాధించింది. శ్రావ్య శ్రీ ప్రాథమిక విద్యను (1 నుండి 7 వరకు ) మధిర సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్ నందు 8.9.10. సి ఓ ఈ దానవాయిగూడెం గురుకుల పాఠశాల నందు ఇంటర్మీడియట్ను డి ఆర్ డి ఏ( బెస్ట్ అవైలబుల్) నుండి కృష్ణవేణి జూనియర్ కళాశాల నందు పూర్తి చేశారు. శ్రావ్య శ్రీ భవిష్యత్తులో ఉన్నతమైన వైద్య విద్యను అభ్యసించి చదువుకున్న పాఠశాలకు తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ గ్రామ పెద్దల ఆధ్వర్యంలోశ్రావ్య శ్రీని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ బొగ్గుల పద్మావతి-వీరారెడ్డి సత్యనారాయణ రెడ్డి రామకృష్ణారెడ్డి చెరుకూరి వెంకటేశ్వర్లు తోటపల్లి ఏసోబు మోదుగు సంపత్ దర్శి నాగయ్య చౌటపల్లి వెంకటేశ్వర్లు దర్శి ఆదాం తాజా మాజీ ఉపసర్పంచ్ దర్శి మురళి బెల్లంకొండ అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో గుడుంబా నిర్మూలనమే ధ్యేయంగా ఎక్సైజ్ శాఖ దాడులు

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 05/06



హనుమకొండ జిల్లా శాయంపేట మండలం లోని సూర్య నాయక్ తండాలో గుడుంబా తయారీ స్థావరాలపై ఎక్సైజ్ శాఖ సిఐ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ తాతాజీ మాట్లాడుతూ గుడుంబా తయారీ కోసం నిలువ ఉన్నటువంటి 700 లీటర్ల బెల్లం పానకంను ధ్వంసం చేసి ఇద్దరిపై కేసు నమోదు చేసి ముద్దాయిల కోసం గాలిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో లక్ష్మణ చారి, ప్రశాంత్, వరుణ్ రెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జనసేన అభిమానుల సంబరాలు

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్



ఆంధ్రప్రదేశ్లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిఠాపురం భారీ మెజార్టీతో గెలవడం పట్ల మంగళవారం రాయికల్ పట్టణంలో జనసేన జగిత్యాల ఇంచార్జ్ బెక్కం గణేష్.. పట్టణ ఇంచార్జ్ కాశి వేణిమల్లికార్జున ఆధ్వర్యంలో నిరుపేదలకు అన్నదానం చేయడంతో పాటు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## యూట్యూబ్ లో సందడి చేస్తున్న జనగామ కలం గళం



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

సిసిసి జనగామ (కల్చరల్ క్రియేటివ్ ఛానల్ జనగామ) అధ్వర్యంలో ఇటీవల యూట్యూబ్ ఛానల్ లో విడుదల చేసిన జనగామ కలం గళం కవులు కళాకారుల సందడే సందడి అనే ప్రత్యేక కార్యక్రమం వీక్షకులల్లో సందడి చేస్తుంది. జనగామ కవులు కళాకారుల ఐక్యవేదిక సహకారంతో

సుమారు 20 మంది కవులు కళాకారులతో రూపొందించిన ఈ కార్యక్రమంలో పెట్లోజు సోమేశ్వరాచారి,అయిలా సోమనర్సింహచారి వ్యాఖ్యతలుగా వ్యవహరించి కొనసాగించగా జి.కృష్ణ సమన్వయకర్తగా వ్యవహరించారు.కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి ప్రారంభంలో మంచి సందేశాన్ని అందించారు.జనగామ కేంద్రంగా ప్రారంబించిన సిసిసి జనగామ యూట్యూబ్ ఛానల్ కార్యక్రమాలను ప్రతి ఒక్కరు వీక్షించి షేర్,లైక్,సబ్స్క్రైబ్,కామెంట్ చేయాలని నిర్వాహకులు బుధవారం జనగామలో విజ్ఞప్తి చేశారు.ఈకార్యక్రమంలో డిఒపి నేనావత్ దశరథ్ నాయక్ లక్ష్మి ప్రసన్న డిజిటల్ స్టూడియో,జనగామ,

కవులు,కళాకారులు లగిశెట్టి ప్రభాకర్,టి.రామచంద్రం,మల్యాల జనార్ధన్ చారి,గొలుసుల ఎల్లయ్య,అంబాల శివనాద్ గౌడ్, కోడం కుమారస్వామి,బుదారపు లావణ్య,జనగామ గానకోకిల వసంత,రేణుకుంట్ల మురళి, చిలుమోజు సాయికిరణ్,బహుజన నిరోషా,కె.జగదీశ్వరి,డాక్టర్ వేముల సదానందం,పొట్టబత్తిని భాస్కర్, గడ్డం మనోజ్ కుమార్,రంగరాజు ప్రసాద్,రాగల్ల డప్పు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి రాష్ట్రీయ బాలపురస్మార్-2025 కొరకు దరఖాస్తుల స్వీకరణ

**-జిల్లా సంక్షేమశాఖ అధికారి కె. చిన్నయ్య**

ప్రజా గొంతుక న్యూస్, మంచిర్యాల నియోజకవర్గం, నస్పూర్:



వివిధ రంగాలలో అభిరుచి, ప్రతిభ కలిగిన 18 సం?లోపు బాలబాలికల నుండి ప్రధానమంత్రి రాష్ట్రీయ బాలపురస్మార్-2025 కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా స్త్రీ శిశు, వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమశాఖ అధికారి కె.చిన్నయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఆవిష్కరణ రంగంలో ఏ రంగంలోనైనా సానుకూలంగా ప్రభావితం చేసే ఆవిష్కరణలు పరిగణలోకి తీసుకోబడతాయని, సామాజిక సేవ రంగంలో మహిళలు, పిల్లలు, ఇతరుల హక్కుల పట్ల సంఘాన్ని ప్రేరేపించడం, నిర్వహించడం, సమీకరించడం వంటి నాయకత్వ నైపుణ్యాలు, పర్యావరణ రంగంలో తీవ్రమైన స్థాయిలలో పర్యావరణ సమస్యలలో స్థిరమైన ప్రయత్నాలు / విజయాలు, క్రీడా రంగంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో స్థిరమైన విజయాలు, కళ సంస్కృతి రంగంలో కళ, సంగీతం (గాత్రం, వాయిద్యం, నృత్యం, పెయింటింగ్ ఇతరత్రా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో సాంస్కృతిక వారసత్వం, విజయాలను ప్రోత్సహించడానికి స్థిరమైన ప్రయత్నాలు, సైన్స్ టెక్నాలజీ రంగంలో

జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సైన్స్, టెక్నాలజీ సమస్యలలో స్థిరమైన విజయాలు పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందనితెలిపారు. ఆసక్తి, అర్హత గల బాలబాలికలు వ్యక్తిగత / ఆయా రంగాలలో పని చేసే సంస్థలు తమ దరఖాస్తులను జూలై 31వ

తేదీ లోగా ఆన్‌లైన్‌లో అవార్డు పోర్టల్ %ష్ట్రజూం://ఖుఋతీసం.స్త్రశీజ.ఆఅ% లో నమోదు చేసుకోవాలని, బాలబాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## మరమ్మత్తుల కారణంగా విద్యుత్ నిలిపివేత

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 05/06

హన్మకొండ జిల్లా శాయంపేట మండలంలో విద్యుత్ సరఫరా మరమ్మత్తుల కారణంతో తహరాపూర్, కొత్తగట్టు సింగారం గ్రామాల్లో గురువారం ఉదయం 7గంటల నుంచి12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఏఈ రాజ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు కావున వినియోగదారులు సహకరించాలని కోరారు

## గ్రీన్ వే ఎన్విరాన్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం



ప్రజా గొంతుక జిల్లా బ్యూరో / ఖమ్మం

గ్రీన్ వే ఎన్విరాన్మెంటల్ సొసైటీ ఆధ్వర్యంలో నేలకొండపల్లిలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ నందు 50వ ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకున్నారు. దీనిలో భాగంగా కళాశాల ప్రాంగణంలో పండ్ల మొక్కలను నాటారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఐకెపి, అశోక రాణి మాట్లాడుతూ, భూమిని పునర్నిర్మించి ఎడారిని తగ్గించి కరువులు రాకుండా చేయడానికి ముఖ్యమైన లక్ష్యంగా పెట్టుకున్న ఐరాస ఎన్విరాన్మెంట్ ప్రోగ్రాం దిశగా ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యులు కావాలని, గ్రీన్ లైఫ్ స్టైల్ ను అలవర్చుకోవడంతోపాటు, పచ్చదనం పరిశుభ్రతల కోసం చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ వే ఎన్విరాన్మెంటల్ సొసైటీ అధ్యక్షులు డి రవికుమార్, కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఆర్. ఆమోస్, ఉమ్మడి ఖమ్మం జిల్లా టిఆర్ఎస్ కార్మిక విభాగం, మాజీ అధ్యక్షులు కాసాని నాగేశ్వరరావు, ఆర్ ఎన్. రెడ్డి, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర, సిబ్బంది, రాజు, ఈదన్న, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### ఖరీఫ్ సీజన్లో ఏకకాలంలో రెండు లక్షల రూపాయలు రుణమాఫీ

# చేయాలనిజిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అమర్లపూడి రాము డిమాండ్

ప్రజా గొంతుక జూన్ 5 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి




ఖరీఫ్ సీజన్లో ఏకకాలంలో రెండు లక్షలు రుణమాఫీ మరియు అన్ని రకాల పంటల విత్తనాలు,ఎరువులు,పురుగు,మందులు మరియు వ్యవసాయ ఉత్పత్తి సాధనాలు,మినీ ట్రాక్టర్స్ 50 శాతం సబ్సిడీపై ఇవ్వాలని దళిత,గిరిజన,చిన్న,సన్నకారు రైతులకు ఉచితంగా ఇవ్వాలని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం దమ్మపేట మండల కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి ఎమ్మార్వో కి మెమోరాడం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము మాట్లాడుతూ మండలంలోని గ్రామాలలో 2024 ఖరీఫ్ సీజన్లో రైతులు వ్యవసాయ పనులు చేస్తూ వ్యవసాయానికి సిద్ధమవుతున్నారు కానీ విత్తనాలు కేవలం జనుము,జీలుగు మాత్రమే ప్రభుత్వం పంపిణీకి సిద్ధం చేసింది జనుము విత్తనాలతో పాటు అన్ని రకాల విత్తనాలు ఎరువులు,పురుగు,మందులు 50% సబ్సిడీతో మరియు వ్యవసాయ ఉత్పత్తి సాధనాలు వ్యవసాయ పరికరాలు మినీ ట్రాక్టర్లు సబ్సిడీతో ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు దళిత,గిరిజన,చిన్న,సన్నకారు రైతులకు ఉచితంగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం 2024 సంవత్సరంలోనే స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేసి రెండింతల ఆదాయం తెచ్చి పెడతామని హామీ ఇచ్చి రైతులను మోసం చేస్తుందన్నారు.దేశంలో అనేక దశాబ్దాల కాలం సబ్సిడీతో వ్యవసాయ పనిముట్లు పురుగుమందులు సబ్సిడీ తో ఇచ్చేవారన్నారు.కానీ బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ వ్యవసాయ రంగాన్ని నాశనం చేయటానికి ఉన్న సబ్సిడీలు రద్దు చేస్తుందని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సర్వరోగ నివారిణి లాగా రైతు బంధువులు చూపించి రైతులను మోసం చేస్తూ నాయని అన్నారు కేవలం బ్యాంక్ అప్పులు తీసుకొని రైతులకు మాత్రమే పంటల బీమా పథకాన్ని వర్తింపజేశాయి కేంద్ర ప్రభుత్వం ఫసల్ బీమా అందరికీ అని కొందరికి మాత్రమే వర్తింపజేశాయి.ఈ విధంగా కాకుండా క్షేత్రస్థాయిలో సర్వే చేసి బ్యాంకు రుణాలతో సంబంధం లేకుండా పంటల బీమా పథకాన్ని దాని ప్రీమియం ప్రభుత్వమే చెల్లించాలని నూతన ప్రభుత్వం ఏకకాలంలో రెండు లక్షలు రుణమాఫీ చేసి తన మాట నిలబెట్టుకోవాలని వరి పంటకు 500 రూపాయల బోనస్ ఇస్తామని చెప్పిన వాగ్దానాన్ని ఇప్పటికీ అమలు జరపలేదని 500 రూపాయల బోనస్ ను వెంటనే వరి పంటకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం నాయకులు పందూరి వీరబాబు,కుంజ కాంతారావు,తాటి వెంకటేశ్వరావు,ఏఐపీకేఎంఎస్ జిల్లా నాయకులు కురసం ముత్యాలరావు,బండి ఆదినారాయణ,వూకే వెంకటేశ్వరావు,జుజ్జురి ముక్తేశ్వరి,లక్ష్మీ,నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి ట్రైబుల్ ఫోరంను జయప్రదం చేయండి

## -ఆదివాసి ఫోరం జిల్లా నాయకులు కుంజా కృష్ణ

ప్రజాగొంతుక జూన్ 5 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి

ములకలపల్లి జూన్ 5 నవభూమి:ఈనెల 9 వ తారీఖున ఆదివాసీల ట్రైబల్ ఫారం ఆధ్వర్యంలో కొత్తగూడెంలో శ్రీరామ ఫంక్షన్ హాల్ లో జరుగు రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ.ములకలపల్లి మండలం లోని గుట్ట గూడెం గ్రామంలో ఆదివాసీలతో ప్రచారం నిర్వహించడం జరిగిందని.ఈ నెల 9న జరిగే ఆదివాసి ట్రైబుల్ ఫోరం రాష్ట్ర సదస్సును ఆదివాసీలు అందరూ ప్రతి గ్రామం నుండి బయలుదేరి విజయవంతం చేయాలని కోరుతూ ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆదివాసి ఫోరం జిల్లా నాయకులు కుంజా కృష్ణ మాట్లాడుతూ.దేశంలోనే ఆదివాసీల పక్షాన పోరాడి సంఘాలు సరైనవేమి లేవని ట్రైబల్ పోరాన్ని ఏర్పాటు చేసుకొని ఆదివాసీల హక్కుల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదివాసి వ్యతిరేక వ్యతిరేకంగా పనిచేసే దోపిడి వర్గాలకు వ్యతిరేకంగా ఆదివాసి భూములు బవులజాతి సంస్థలకు కార్పొరేట్ సంస్థలకు పెత్తందారులకు కేంద్ర ప్రభుత్వం అప్పజెప్పుతోందని కేంద్ర ప్రభుత్వ ఆదివాసి వ్యతిరేక విధానాలకు త్రికంగా దేశంలోనే ఆదివాసీలు పెద్ద ఎత్తున పోరాడాలని హక్కులను చట్టాలను కాపాడుకోవాలని ఆదివాసీలకు అఖిలభారత ట్రైబల్ ఫోరం జిల్లా నాయకులు కుంజా కృష్ణ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో



ఆదివాసీ నాయకులు వంకా సురేష్ దొబ్బ వెంకటేశ్వర్లు విజయ్ కుమార్ సున్నం జయేందర్ కొర్రి కృష్ణ వంక వెంకటేశ్వర్లు మడివి తిర్పతమ్మ కొర్రి రత్తమ్మ రంగమ్మ కొర్రి వెంకటమ్మ వెంకటమ్మ వంక వెంకటమ్మ నరేష్ సడియం కోటేష్ వంక నాగేష్ సడియ ముచ్చెలు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**-పరకాల ఎక్సైజ్ సీఐ తాతాజీ**

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 05/06



హన్మకొండ జిల్లా శాయంపేట మండలంలోపర్యావరణ పరిరక్షణ కొరకై ప్రతి ఒక్కరు బాధ్యతగా వహించి పరిరక్షణ కోసం కృషి చేయాలని పరకాల ఎక్సైజ్ సిఐ తాతజీ అన్నారు బుధవారం రోజున వనసంరక్షణ సమితి కాట్రపల్లి మరియు ప్రజ్వల్ రైతు ఉత్పత్తి దారుల సంఘం ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహిస్తున్నటువంటి డెన్స్ ఫారెస్ట్ లో 200 మొక్కలు నాటారు అనంతరం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కొరకై ప్రతి ఒక్కరు బాధ్యతగా వహించాలని దీనికి గానూ పర్యావరణ పరిరక్షణకు ముఖ్యపాత్ర కేవలం రైతాంగమే వహించాలని అధిక దిగుబడుల సాదించడం కోసం విచ్చలవిడిగా అధిక మొత్తంలో రసాయనిక ఎరువులు పురుగుమందులు వాడడం వల్ల వాతావరణ కలుషితమై సరైనటువంటి సమయంలో వర్షాలు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నటువంటి కర్షకులు ప్రజలు పర్యావరణాన్ని పరిక్షించే విధంగా ప్రతి ఒక్కరూ పాటుపడాలని అన్నారు ప్రజ్వల్ రైతు సంఘం మేనేజర్ గుడిమల్ల మానస చౌదరి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఐక్యరాజ్య సమితి పర్యవరణ పరిరక్షణకు 1973 నుండి ప్రపంచ వ్యాప్తంగా చాలా కార్యక్రమాలు నేల నీరు పర్యావరణం బాగు చేయటం జరుగుతుంది అని రైతులందరూ వ్యవసాయ సాగులో వివిధ ఎరువులు పురుగుమందులు నేలకు అందించడం వల్ల నేల సారం తగ్గి నిస్సాహిత స్థితిలో మారి సరైనటువంటి దిగుబడులను సాధించలేక పంటల్లో పురుగుమందులు పిచికారిలా అనంతరం ఆ ఖాళీ డబ్బాలను నీటిలో కడగడం వల్ల నీటి కాలుష్యం ఏర్పడి ఈ ప్రభావం అంతటి కూడా పర్యావరణం మీద పడి ఆదిక ఉష్ణోగ్రత ఏర్పడి దీనికి ఉదాహరణకు వీస్తున్నటువంటి వడగాలులే దీని గల కారణం ఉష్ణోగ్రత ఈ సంవత్సరం 45 డిగ్రీలు పెరిగాయని 55 డిగ్రీలు పెరిగిన అర్చర్యపడవలసిన అవసరం లేదు అని వివరించారు పర్యావరణం పరిరక్షించే విధంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యవరణం పరిరక్షించడంలో భాగంగా ప్రతి ఒక్కరు తమ వంతుగా మొక్కలను ఇంటి చుట్టు పరిసరాలలో నాటుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వన సంరక్షణ సమితి ఫారెస్ట్ అధికారులు రతన్ లాల్, ప్రవీణ్ ప్రజ్వల్ రైతు ఉత్పత్తి దారుల సంఘం సిబ్బంది,సునీల్, తిరుపతి, గౌస్,రవిచందర్ ,భానుమతి తదితరులు పాల్గొన్నరు.

## సోమనాథ క్షేత్రంలో అఖండ మహా మృతంజయ యజ్ఞం



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

బుధవారం రోజున స్థానిక శ్రీ సోమనాథ క్షేత్రం చౌటుప్పల్ లో మాస శివరాత్రి సందర్భంగా శ్రీ అఖండ మహా మృత్యుంజయ యజ్ఞం నిర్వహించడం జరిగింది.ఇట్టి యజ్ఞంలో స్థానిక మున్సిపల్ చౌటుప్పల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, కౌన్సిలర్ల సందగళ్ళ విజయసతీష్, బొడిగె అరుణభాలకృష్ణ,మరియు క్షేత్ర కమిటీ భక్తులు బడుగు.నరసింహా,డాక్టర్ వేముల నరసింహా,సుభాష్, గట్టుప్రభాకర్,ఈశ్వరయ్య,కృష్ణమూర్తి,రవీందర్,గణేష్,సులోచన,యమున,అమృతమ్మ,లలిత,యజ్ఞం వేద పురోహితులచే నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ కోట రాంబాబును మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి విజయంలో కీలక పాత్ర పోషించిన డాక్టర్ కోట రాంబాబు ని అభినందించిన నాయకులు. ఖమ్మం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా భారీ మెజార్టీతో విజయం సాధించిన రామ సహాయం రఘురాం రెడ్డి విజయంలో మధిర నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీ రావడంలో కీలక పాత్ర పోషించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ కోటా రాంబాబు ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎరుపాలెం మండల నాయకులు ( గ్రామీణ వైద్యులు )మేకల రమేష్ గుండ్ల రత్నబాబు కనకం ముత్తయ్య సకుర్తి వెంకటేష్ చింతిరాల శ్రీనివాసరావు మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పెంచి పుడమి తల్లికి పునర్జీవం పోయాలి.

## -పూర్వ విద్యార్థుల ఐక్యవేదిక లింగాలఘణపురం.

ప్రజాగొంతుకన్యూస్/లింగాలఘణపురం

పూర్వ విద్యార్థుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం లింగాల గణపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్థాపించబడి నేటికీ 67 వసంతాలు ఎందరో విద్యావంతులను మేధావులను ఉన్నత శిఖరాలకు ఎదిగేలా చేసిన, చేస్తున్న పాఠశాల ప్రారంభం రోజు, ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని స్వామి వివేకానంద పార్కులో మొక్కలు నాటారు.నేటి ఈ పోటీ ప్రపంచం ఆర్థిక సంపాదనలో పడి భూమాతను కలుషిత కొరకు నెట్టేస్తున్నారని ప్లాస్టిక్ ఉత్పత్తులు తగ్గించాలని సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులకు పెద్ద పీఠం వేయాలని కాలుష్యాన్ని నివారించాలని, పర్యావరణాన్ని పరిరక్షించాలి, జీవావరణ వ్యవస్థను కాపాడాలని ఆదిశగా ప్రతి ఒక్కరూ ప్రకృతి ప్రేమికులుగా మారి మొక్కలు పెంచి, పుడమి తల్లికి పునర్జీవం పోయాల్సిన బాధ్యత అందరి మీద ఉన్నదని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, గ్రామ పెద్దలు కేమిడి బిక్షపతి , ఎడ్ల రాజు ,పూర్వ విద్యార్థుల ఐక్యవేదిక ప్రతినిధులు కర్రే వీరన్న, బొడ్డు వెంకన్న, వంగ మురళి,, రాగల ఉపేందర్,, బోయిని రమేష్,ఓడపల్లి శ్రీధర్, పల్లపు కార్తీక్,



ఉడుగుల భాగ్య, గట్టగళ్ళ అనిల్, ఎదునూరి వీరన్న, వంగరాజు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవము కార్యక్రమంలో పాల్గొన్న నందికొండ మున్సిపాలిటీ కమిషనర్, చైర్మన్



ప్రజా గొంతుక ప్రతినిధి //షేక్ షాకీర్ //నల్లగొండ జిల్లా// నాగార్జున సాగర్ నియోజక వర్గం //

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నందికొండ మున్సిపాలిటీ లోపర్యావరణ దినోత్సవ సందర్భంగా నందికొండ మున్సిపాలిటీ 1వ వార్డులో బి సి స్కూల్ నందు మొక్కలు నాటిన కమీషనర్ మరియు చైర్మన్ అనంతరం చైర్మన్ మాట్లాడుతూ ఈ భూమిపై పచ్చదనాన్ని పెంచి , కాలుష్యాన్ని తగ్గించి, స్వర్గ ధామంగా చేస్తామని మరొక్కసారి నందికొండ మున్సిపాలిటీ ప్రజలకు ప్రపంచ పర్యావరణ దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నందికొండ మున్సిపాలిటీ కమిషనర్ స్థానిక కౌన్సిలర్లు 1వ వార్డు కౌన్సిలర్ రమావత్ మంగ్త నాయక్ ,3వ వార్డు కౌన్సిలర్ దేగల నాగ శిరీష, మోహన్ నాయక్ ,మరియు మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ పి.ఉదయకుమార్ ను కలసిన ఆయుష్ రీజనల్ డిప్యూటీ డెరక్టర్ డా. హేమలత



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

ఆయుష్ రీజనల్ డిప్యూటీ డెరక్టర్ డా.హేమలత బుధవారం మధ్యాహ్నం నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ పి.ఉదయకుమార్ ను కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయుష్ డిస్పెనారీల నిర్వహణ,అలాగే జిల్లా కేంద్రంలో పంచకర్మ ఏర్పాటు చేయుటకు తగు స్థలం కేటాయించాలని ఆమె కలెక్టర్ ను కోరారు.పంచకర్మ నిర్వహణకు ఏరియా ఆస్పత్రిలో అనువైన రూంలను సూచిస్తే తగు ఆదేశాలు జారీ చేయడం జరుగుతుందని కలెక్టర్ సూచించారు. అనంతరం పట్టణం లోని యునాని డిస్పెన్సరీ తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆయుష్ నోడల్ అధికారి డా.గోపాల్,డా.మంజుల, డా.షాభజ్ మాలిక్,ఫార్మ్ సిస్టు మురళి కృష్ణ,దశరథ్,భాస్కర్,గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న యువకుడు

ప్రజాగొంతుక న్యూస్/జమ్మికుంట టౌన్:



జమ్మికుంట మండలం వెంకటేశ్వర్ల పల్లి గ్రామానికి చెందిన పొలసాని కార్తీక్ (26) అనే యువకుడు జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగి చనిపోయాడు . పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మృతుడు హైదరాబాదులో టెక్ మహేంద్ర కంపెనీలో ఉద్యోగం చేస్తూ ఉండేవాడు. ఆదివారం రోజు కార్తీక్ తండ్రి పొలసాని సంపత్ రావు తిరుపతి పోదామని రమ్మంటే లీవు దొరకదు నేను రాను మీరు పోయి రండి అని చెప్పాడు అని, తిరుపతిలో ఉన్నప్పుడు 50 వేల రూపాయలు కావాలని అడిగినాడు వచ్చినంక ఇస్తా అని అన్నాను.ఇంటికి వచ్చాక బుధవారం ఉదయం 5:30 లకు కార్తీక్ రాత్రి పురుగుల మందు తాగి ఇంటిముందు మంచం మీద చనిపోయి పడి ఉన్నాడు. ఫోన్ చెక్ చేయగా తనకు అప్పులు బాగా ఉన్నాయని తెలిసింది. అప్పు తీర్చలేనని జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగి చనిపోయినాడు అని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

## ఆయిల్ ఫామ్ పంట సాగుపై సిర్సపల్లిలో రైతు అవగాహన సదస్సు



ప్రజాగొంతుక న్యూస్/జమ్మికుంట టౌన్:

తెలంగాణ ఉద్యాన%ఉ% వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఉన్నటువంటి లోహియా ఎడిబుల్ ఆయిల్ ప్రైవేట్ లిమిటెడ్ వారు ఆయిల్ పామ్ పంట సాగు చేస్తున్న హుజురాబాద్ మండలంలోని సిర్సపల్లి గ్రామంలో రైతు క్షేత్ర ప్రదర్శన మరియు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్రం ఆయిల్ పామ్ సాంకేతిక సలహాదారు డాక్టర్ యాగాస్ రంగనాయకులు మాట్లాడుతూ రాబోయే తరాలకు ఆయిల్ పామ్ సాగు బంగారు భవిష్యత్తుకు నాంది పలకనుందని తెలిపారు. ఈ పంట సాగు వల్ల రైతులకు మంచి నికరాదాయం లభించి ఆర్థికంగా రైతు బలపడే అవకాశం ఉందన్నారు. పంట కొనుగోలు గురించి రైతులకు ఎలాంటి సందేహాలు అవసరం లేదని తెలంగాణ ఆయిల్ పామ్ చట్టం 1993 రైతులకు బ్రహ్మాస్త్రం గా ఉందని పేర్కొన్నారు. అంతే కాకుండా లోహియా కంపెనీ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం యశ్వంతరావుపేట గ్రామంలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకై 30 ఎకరాల స్థలం కొనుగోలు చేయడం జరిగిందని త్వరలోనే రైతులందరి సమక్షంలో శంకుస్థాపన చేయడం జరుగుతుందని ప్రకటించారు. అదే గ్రామానికి చెందిన కన్నబోయిన మహేందర్ యాదవ్ ని ఉత్తమ రైతుగా గుర్తించి ఘనంగా సత్కరించారు.ఇందులో భాగంగా కెవికె జమ్మికుంట శాస్త్రవేత్త వేణుగోపాల్ మాట్లాడుతూ ఇతర పంటలతో పోలిస్తే ఆయిల్ పామ్ పంట వల్ల రైతుకు లాభం చేకూరే అవకాశం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి వి అయిలయ్య, కరీంనగర్ జిల్లా రీజినల్ మేనేజర్ కె విజయభరత్, మాజీ సర్పంచ్ ఎడ్ల విజయ్ కుమార్, క్లస్టర్ ఏఈవో అనూష, ఆయిల్ పామ్ కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్ వేణు మరియు సిర్సపల్లి రైతులు పాల్గొన్నారు.

## రఘునందన్ రావుకు శుభాకాంక్షలు తెల్పిన భరత్ సింహా రెడ్డి



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో భాగంగా మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన మాధవనేని రఘునందన్ రావు ను కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి కుత్బుల్లాపూర్ బీజేపీ సీనియర్ నాయకులు చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.

## ఘనంగా గాదె మహిపాల్ జన్మదిన వేడుకలు

**బీజేపీ పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణుల మధ్య జిల్లా కార్యవర్గ సభ్యులు జన్మదిన వేడుకలు**



కుల్కచర్ల, ప్రజా గొంతుక న్యూస్ : వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు, మాజీ మండల అధ్యక్షులు గాదె మహిపాల్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు పార్టీ నాయకుల సమక్షంలో ఘనంగా నిర్వహించినారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు,జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి గణపురం వెంకటయ్య గౌడ్, జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు సౌమ్య వెంకట్ రాంరెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు జెమిలి సురేష్,మాజీ ఎంపీటీసీ వార్వల అంజిలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న తోటి యువకులకు మిత్రులకు చేదోడువాదోడుగా ఉంటూ,పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి పని చేసిన వ్యక్తి అని కొనియాడారు.చిన్నతనం నుంచే హిందూ మానవతా విలువలు చాటుకోవడం గొప్ప విషయమని అన్నారు.అదేవిధంగా యువతకు మార్గదర్శకంగా ఉంటూ

కలుపుకుపోయే మనస్తత్వం స్నేహానికి మారుపేరు మహిపాల్ అన్నారు.ఎంత ఎదిగిన ఒదిగి ఉండడమే తన నిజమైన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ జన్మదిన వేడుకలలో మాజీ సర్పంచ్ జానకిరామ్ చౌహన్,బీజేపీ పార్టీ వివిధ శాఖల అధ్యక్షులు, కార్యదర్శులు, పార్టీ ముఖ్య నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## గెలిచిన ఎంపీలను కలసిన బీజేపీ నాయకులు



మనోహరాబాద్ 05జూన్(ప్రజా గొంతుక)

పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచిన ఎంపీలను మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల బీజేపీ నాయకులు బుధవారం కలిశారు.మెదక్,మల్కాజ్ గిరి పార్లమెంట్ స్థానాలలో గెలిచిన రఘునందన్ రావు,ఈటెల రాజేందర్ లను రాష్ట్ర సర్పంచ్ల పోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్,చంద్ర శేఖర్ ముదిరాజ్,బీజేపీ నాయకులు వారిని కలసి శాలువాలతో సన్మానించి,శుభాకాంక్షలు తెలిపారు.సహకారాలు అందిస్తే పార్టీ అభివృద్ధి కోసం అందుబాటు ఉంది,నిరంతరం శ్రమిస్తామని వారుతో తెలిపినట్లు నత్తి మల్లేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## దివీస్ పరిశ్రమనందు ప్రపంచ పర్యావరణ దినోత్సవం



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా దివీస్ పరిశ్రమ నందు కార్మికులు, ఉద్యోగులందరు పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతిజ్ఞ చేశారు.భూపునరుద్ధరణ, ఎడారికరణ మరియు కరువును తట్టుకోవడం కొరకు అవగాహన పై ర్యాలీని మొబైల్ ఎగ్జిబిషన్ ను కంపనీ ఆవరణలో నిర్వహించడం జరిగింది.పర్యావరణ పరిరక్షణ పై మరింత సమాచారాన్ని ఉద్యోగులందరికీ తెలియపరచడం కోసం పర్యావరణ అవగాహన ఎగ్జిబిషన్ సెంటర్ నందు దృశ్య,శ్రవణ కార్యక్రమాన్ని నూతనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దివీస్ పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ ఎస్. రామకృష్ణ, పి శ్రీనివాస్,జనరల్ మేనేజర్ జి.బాలకిషోర్, పి.సుధాకర్,ఇన్విరాన్ మెంట్ డిపార్మెంట్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ డివి రాఘవేంద్రరావు,మరియు పరిశ్రమ ఉద్యోగులు,సిబ్బంది పాల్గొన్నారు.

## 2024 నీట్ ఫలితాలలో హాలియా టైమ్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం



ప్రజా గొంతుక ప్రతినిధి// షేక్ షాకీర్// నల్గొండ జిల్లా/ నాగార్జునసాగర్ నియోజకవర్గం/హాలియా

నిన్న ప్రకటించిన నీట్ ఫలితాలలో స్థానిక టైం స్కూల్ విద్యార్థులు అయిన నెమలి గీతాంజలి తండ్రి రాంరెడ్డి సాధించిన మార్కులు 535/720 మరియు ఆంగోత్ శ్రీకాంత్ తండ్రి రమేష్ సాధించిన మార్కులు 513/720 .ఇట్టి మార్కులను సాధించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం నులక రవీందర్ రెడ్డి,మంద నర్సిరెడ్డి, మంద నరేందర్ రెడ్డి, మరియు పాఠశాల ప్రిన్సిపాల్ కత్తి కోటి రెడ్డి ,ప్రశంసించటం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం మరియు తల్లిదండ్రులు పాల్గొనడం జరిగినది.

## ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎన్ఎస్యుఐ యూత్ కాంగ్రెస్ నాయకులు

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



తెలంగాణ రాష్ట్ర లోక్‌సభ ఎన్నికల ఫలితాలు, కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఎన్ ఎస్ యు ఐ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర కార్యాలయం లో ఆఫీస్ బేరర్లతో బుధవారం తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్ ఫలవంతమైన చర్చలు జరిపారు. రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో ఎన్ ఎస్ యు ఐ యూత్ కాంగ్రెస్ నాయకులదే కీలక భూమిక పోషించిందని గొల్ల జాన్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆఫీస్ బేరర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఫలితాలలో ఎంబిబిఎస్ సీటు సాధించిన కృష్ణవేణి పాఠశాల పూర్వ విద్యార్థి.



ప్రజా గొంతుక ప్రతినిధి// షేక్ షాకీర్// నల్గొండ జిల్లా నాగార్జునసాగర్/ నియోజకవర్గం/హాలియా //

నల్గొండ జిల్లా అనుముల మండలం హాలియా మున్సిపాలిటీలో స్థానిక కృష్ణవేణి హైస్కూల్ చెందిన పూర్వవిద్యార్థి కే యామినినిన్న వెలువడిననీట్- 2024 ఫలితాలలో

ఉత్తమ ప్రతిభ కనబరిచిరాష్ట్ర స్థాయిలో97% పర్సెంట్610/720 మార్కులతో ఎంబిబిఎస్ లోసీటుసాధించింది.ఈ సందర్భంగా పాఠశాలలోజరిగిన కార్యక్రమంలో పాఠశాల చైర్మెన్నిమ్మల లక్ష్మారెడ్డి పాల్గొని ఇట్టి ఉత్తమప్రతిభకనబరిచినవిద్యార్థినిజి

అభినందించారు. పాఠశాలస్థాయిలోఅందించే నాణ్యమైన విద్య ద్వారానే ఇలాంటి ఫలితాలుసాధించవచ్చు అనిసూచించారు.ఈ కార్యక్రమంలోఉపాధ్యాయుని ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

## నీట్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబడచిన గిరిజన బిడ్డ అనుషా

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



వైద్య విద్య ప్రవేశానికి నిర్వహించిన నీట్ ఫలితాల్లో అచ్చంపేట మండలం శివారు తండ గ్రామానికి చెందిన పి. అనుష ఆల్ ఇండియా లో 617 వ ర్యాంక్ సాధించారు.శివారు తండ గ్రామానికి చెందిన లక్ష్మణ్,లలిత కూలీ పనులు చేసుకుంటూ కూతురుని చదివించారు. పి.అనూష ఆ గ్రామంలో 1వ తరగతి నుంచి 5వ తరగతి చదివినారు. 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు అచ్చంపేటలో గౌతమి ఉన్నత పాఠశాలలో చదువుకున్నారు. ట్రైబల్ వెల్ఫేర్ గురుకులం వరంగల్ లో ఇంటర్మీడియట్ పూర్తి చేశారు. నీట్ ఫలితాలలో మంచి ప్రతిభ కనబరచడంతో కుటుంబ సభ్యులు పి. రాము,బుజ్జి,మరౌని,చంటి,మల్లేష్, విజయ్,అజయ్,రవి,తిరుపతి,అరుణ్, రమేష్ సంతోషం వ్యక్తం చేయగా రాజకీయ నాయకులు, గ్రామస్తులు, యువజన సంఘాలు, ప్రజలు అభినందించారు.

## నల్లగొండ ఎంపినీ మర్యాదపూర్వకంగా కలిసిన ఏకే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్



ప్రజా గొంతుక ప్రతినిధి// షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా //నాగార్జున సాగర్ నియోజక వర్గం//

నల్లగొండ పార్లమెంట్ ఎంపీగా భారీ మెజార్టీతో విజయం సాధించి దేశంలోని 543 స్థానాలలో టాప్ సెవెన్ లో నిలిచి మన తెలంగాణ ఖ్యాతిని ఎర్రకోట పై ఎగరేసిన నల్లగొండ ముద్దుబిడ్డ.కుందూరు రఘువీర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కని ఇచ్చి శు భాకాంక్షలు తెలియజేసిన ఏకే ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టెబోయిన అనిల్ కుమార్ గారు తదితరులు పాల్గొన్నారు

## జనసేన అభిమానుల సంబరాలు



మనోహరాబాద్ 05జూన్ (ప్రజా గొంతుక)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన శాసన సభ ఎన్నికలలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిఠాపురంలో భారీ మెజార్టీతో గెలవడం పట్ల మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్ళకల్ గ్రామంలో పవన్ కళ్యాణ్ అభిమానులు టపాసులు కాల్చి,మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు.భవిష్యత్తులో మంచి పాలన అందించాలని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు వారు తెలిపారు.పవన్ కళ్యాణ్ పై ఉన్న అభిమానంతో జన్మదిన వేడుకలు నిర్వహించడమే కాకుండా ఆయన్ని ఆదర్శంగా తీసుకొని సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో హరీష్ గౌడ్,ఉట్ల వెంకటేష్,బాలు గౌడ్,శ్రీను నాయుడు,జరేష్ నాయుడు,దుర్గ ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

### గుత్తి కోయ ప్రాంతాలలోని పిల్లలకు

# ఆరోగ్య సేవలు అందించాలి : ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

టాటా ట్రస్ట్ స్వచ్ఛంద సంస్థ సభ్యులతో సమావేశం

ప్రజా గొంతుక న్యూస్ /ములుగు జిల్లా/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు జూన్ 5 : గుత్తి కోయ ప్రాంతాలలోని పిల్లలకు ఆరోగ్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.

బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో టాటా ట్రస్ట్ స్వచ్ఛంద సంస్థ సభ్యులతో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఆర్డీవో సత్యపాల్ రెడ్డితో కలిసి సమావేశాన్ని నిర్వహించారు.

గుత్తి కోయ ప్రాంతాలలో రక్తహీనత, పౌష్టిక ఆహారా లోపంతో బాధపడే చిన్నారు లకు పైలెట్ ప్రాజెక్టు ద్వారా ఆరోగ్య పరీక్షలు, సేవలు అందించే కార్యక్రమాలు చేపట్టే విధంగా చూడాలని టాటా ట్రస్ట్ సభ్యులలో జిల్లా కలెక్టర్ ఈ సమావేశం లో చర్చించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయం చేసే రైతులు పంట పొలాలలో సోలార్ ప్యానల్స్ వినియో గించడం ద్వారా ఉపాధి పొందే అవకాశం ఉంటుందని, ఆసక్తి కలిగిన రైతులకు సోలార్ ప్యానల్స్ ద్వారా ఎలాంటి ఉపయోగాలు ఉన్నాయో, వాటి ద్వారా వచ్చే ఆదాయ మార్గాలపై రైతులకు అవగా హన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణలత లెనిన, జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర, మైనారిటీ సంక్షేమ అధికారి ప్రేమలత , టాటా ట్రస్ట్ స్వచ్ఛంద సంస్థ రీజనల్



మేనేజర్ భగీరథ గోప్, ఏరియా మేనేజర్ వెంకట్రావు మంత్ తదితరులు పాల్గొన్నారు.

# వలస కూలీలను మోసం చేస్తున్న మాన్భూమ్ నిర్మాణం సంస్థ..





ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

ఇతర రాష్ట్రాల నుండి పొట్టచేత పట్టుకుని బ్రతుకుదెరువు కోసం గాజులరామారం ప్రాంతానికి వలస వచ్చి పనిచేస్తున్న ఓ కాంట్రాక్టర్ తో పాటు పలువురు కార్మికులను మాన్భూమ్ నిర్మాణ సంస్థ మోసం చేసిందని ట్రేడ్ యూనియన్ నాయకులు, బాధితులు ఆరోపించారు.వివరాల్లోకి వెళితే కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ కైలాష్ హిల్స్ కాలనిలో పరికి చెరువును అనుకుని నిర్మితమవుతున్న మాన్భూమ్ కన్స్ట్రక్షన్ గత కొన్ని నెలలుగా కార్మికులను, కాంట్రాక్టర్ తో పనిచేయించుకుని వారికీ రావాల్సిన 57 లక్షల పని డబ్బులు ఇవ్వకపోవడమే కాకుండా అందులో ఉన్న రెండు కోట్ల నిర్మాణ సెంట్రింగ్ సామాగ్రి నీ కూడా బాధిత కాంట్రాక్టర్ కు ఇవ్వకుండా మొండి వైఖరి చూపుతున్నారని బాధితుడు టి ఆర్ యాదవ్ తన కార్మికులతో కలిసి సోమవారం తెలంగాణ రాష్ట్ర భవన మరియు ఇతర నిర్మాణ రంగాల కార్మికుల ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కమిటీని సంప్రదించారు... ఇదే విషయమూపై బుధవారం మాన్ భూమ్ యాజమాన్యంతో కార్మికులతో కలిసి చర్చించేదుకు వస్తే బయటకు పంపి గేటువేసి సమాధానం చెప్పకుండా మొండి వైఖరి ప్రదర్శిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు...దీనికి నిరసనగా కార్మికులకు, కాంట్రాక్టర్ కు న్యాయం జరగే వరకు తమ పోరాటం ఆపామంటూ బుధవారం మన్భూమ్ కన్స్ట్రక్షన్ సైట్ ముందు టెంట్ వేసి బైటాయించి నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఈ. చిన్నరావు, ప్రధాన కార్యదర్శి భద్రగామ ఆంజనేయులు, రాష్ట్ర సహాయ కార్యదర్శి డానియాల్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఎన్. మధు సుధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి టి. నగేష్ రేడ్డి, కుత్బుల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు పి. సంపత్ రెడ్డి, భాధిత కాంట్రాక్టర్ టి ఆర్ యాదవ్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు కూడా తమ తమ ఇండ్లలో మొక్కలు నాటాలి...




- ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ హేమంత్ కుమార్

ప్రజా గొంతుక పెద్దపల్లి :

ప్రపంచ పర్యావరణ దినోత్సవం

నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లా కోర్ట్ ఆవరణలో డాక్టర్ .డి .హేమంత్ కుమార్ , జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది. బుధవారం నాటిన మొక్కలను న్యాయవాదులు మరియు సిబ్బంది కూడా దత్తత తీసుకోవాలని తెలిపినారు. ఇట్టి కార్యక్రమంలో .కే .స్వప్న రాని , సీనియర్ సివిల్ జడ్జి , పెద్దపల్లి, శ్రీ నుచ్చు శ్రీనివాస్, కోరండ్ల సంకీర్తన, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ సభ్యులు, కే .వాసు , జనరల్ సెక్రటరీ, బార్ అసోసియేషన్, పెద్దపల్లి జి.మల్ల రెడ్డి, సీనియర్ న్యాయవాది, తాని నరేష్, సాగర్, రాధికా న్యాయవాదులు మరియు కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు ఈ సందర్భంగా న్యాయమూర్తి పర్యావరణ పరిరక్షణ కొరకై అవగానే కల్పించారు. అలాగే రోజుకు రోజుకు భూతాపం బాగా పెరిగిపోతున్నదని తెలిపినారు దానికి తగ్గించుకోవాలంటే ప్రతి ఒక్కరు కూడా తమ తమ ఇండ్లలో మొక్కలు నాటాలని తెలిపినారు ప్రతి గవర్నమెంట్ ఆఫీస్ లలో కూడా ప్రతిఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటాలని తెలిపినారు. మొక్కలు నాటడంవల్ల భూతాపం క్రమేపి తగ్గుకుంటూ వస్తుందని తెలిపినారు. అలాగే ప్రతిఒక్కరు వారి కుటుంబ సభ్యుల యొక్క పుట్టినరోజు కానీ పెళ్లిరోజు కానీ జరుపుకున్నపుడు ప్రతి ఒక్కరు కూడా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు.

## చేవెళ్ల గడ్డపై ఎగిరినా బిజెపి జెండా

భారీ మెజారిటీతో చేవెళ్ల ఎంపీ గా గెల్పొందిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి

మండల బిజెపి పార్టీ కిసాన్ మోర్చా అధ్యక్షులు మాసయ్య

ప్రజాగొంతుక,చౌడాపూర్:



బుధవారం రోజున చౌడపూర్ మండల బిజెపి పార్టీ కిసాన్ మోర్చా అధ్యక్షులు మాసయ్య ఓ ప్రకటనలో మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ గా కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కసారి ధన్యవాదములు. చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి హార్థిక శుభాకాంక్షలు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించిన ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్తకు,ప్రజలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నాను అని అన్నారు.

## తూరుబాక గ్రామ పంచాయతీకి రాష్ట్రస్థాయి అవార్డు



ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా తూరుబాక గ్రామపంచాయతీకి రాష్ట్రస్థాయి లో గుర్తింపు లభించింది. బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పర్యావరణం, అడవులు, సైన్స్ అండ్ టెక్నాలజీ (ఈ ఎఫ్ ఎస్ టి) మరియు తెలంగాణ కాలుష్య నివారణ మండలి ఆధ్వర్యంలో హైదరాబాదులో నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమంలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ విభాగంలో తూరుబాక గ్రామపంచాయతీకి అవార్డు దక్కింది. ఈ అవార్డు ని శ్రీమతి ఏ. వాణి ప్రసాద్ ఐఏఎస్ (ప్రిన్సిపల్ సెక్రటరీ ఆఫ్ ఈ ఎఫ్ ఎస్ టి) చేతుల మీదుగా దుమ్ముగూడెం మండల పంచాయతీ అధికారి జి. ముత్యాలరావు, తూరుబాక పంచాయతీ కార్యదర్శి యు. శ్వేత అవార్డు అందుకున్నారు.

## బయోమెట్రిక్ ప్రక్రియ పకద్బందీగా నిర్వహించాలి

-జిల్లా అదనపు కలెక్టర్ వి.రాహుల్

ప్రజా గొంతుక న్యూస్, మంచిర్యాల కలెక్టరేట్:



ఈ నెల 9వ తేదీన జిల్లాలో జరుగనున్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలో బయోమెట్రిక్ ప్రక్రియను పకద్బంధీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ బి.రాహుల్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో రామగుండం ఎ.సి.పి. సురేంద్ర, ప్రాంతీయ సమన్వయకర్త డా: వి.చక్రపాణితో కలిసి గ్రూప్-1 పరీక్ష సన్నద్ధతలో భాగంగా బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణ కొరకు 27 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 9 వేల 384 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. ఈ క్రమంలో బయోమెట్రిక్ హాజరు నమోదు చాలా కీలకమని, విధి నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని తెలిపారు. బయోమెట్రిక్ నిర్వహణకు అందరు సుశిక్షితులు కావాలని, సహకారంగా పోలీసు బయోమెట్రిక్ బృంద సభ్యులు ఉంటారని, అందరు కలిసికట్టుగా పని చేసి పరీక్షను పకడద్బంధీగా నిర్వహించాలని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు కేటాయించిన 71 మంది బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లకు "హాండ్స్ ఆన్"పై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, ఈ శిక్షణ పరీక్ష నిర్వహణలో ఉపయోగపడుతుందని తెలిపారు. పోలీస్ బయోమెట్రిక్ అధికారి ప్రమోద్, సహాయ అధికారి ముజాహిద్, బయోమెట్రిక్ సమన్వయకర్త జాడి మహేష్లు ఇన్విజిలేటర్లకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అత్యాశ, అమాయకత్వం

# వలన సైబర్ నేరాలకు గురి అవుతున్నారు...

**-డిసిపి వెంకటరమణఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి**

ప్రజా గొంతుక పెద్దపల్లి :



బుధవారం సైబర్ క్రైమ్ డిసిపి వెంకటరమణ మరియు ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఆర్జీ వన్ పరిధిలోని ఒసిపి 5 మైన్ వద్ద ఏర్పాటు చేసిన సైబర్ నేరాలపై సింగరేణి కార్మికులకు అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఏసీపి మాట్లాడుతూ,,సాదారణగా ప్రజలు అత్యాశ, అమాయకత్వం వలన సైబర్ నేరాలకు గురి అవుతున్నారని అనారు. ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరగాళ్ళు ఎన్నో రకాలుగా అమాయక ప్రజల నగదును దోచుకుంటున్నారని, సైబర్ నేరాల బారిన పడే వారి సంఖ్య పెరుగుతుందని అన్నారు అందుకే ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ప్రతి జిల్లాలో సైబర్ నేరాలను నియంత్రించేందుకు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని అన్నారు.మహిళలను ఎరచూపి వీడియో కాల్స్ ద్వారా బ్లాక్ మెయిల్ చేస్తూ డబ్బులు దోచుకుంటున్నారని ఇలాంటి వాటిపై వ్యక్తిగతంగా అప్రమత్తంగా ఉండాలని వారు తెలిపారు. ఈ మధ్యకాలంలో పిల్లలు, యువత ఆన్లైన్ యాప్ ల ద్వారా లోన్లు తీసుకొని ఆ డబ్బులతో రమ్మీ గేమ్, ఇతర ఆన్లైన్ గేమ్స్ ఆడుతూ మోసపోతూ ప్రాణాలు తీసుకుంటున్నారని మీ పిల్లలు మోసపోకుండా తగిన జాగ్రత్తలు తల్లిదండ్రులు తీసుకోవాలని, వారి ప్రవర్తన మరియు మొబైల్ ఉపయోగం పై పర్యవేక్షణ ఉండాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రతి ఒక్కరు తమ బంధువులు, స్నేహితులు అప్రమత్తంగా ఉండేలా అవగాహన కల్పిస్తూ బాధ్యతగా మెలగాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో సెల్ ఫోన్ వలన ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో, అన్ని అనర్థాలు కూడా జరుగుతున్నాయని, సెల్ ఫోన్ వినియోగం పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. కష్టపడి సంపాదించుకున్న డబ్బును ఎవరో తెలియని నేరస్థుడు సాంకేతికతను, ప్రజల అమాయకత్వాన్ని ఉపయోగించుకొని సైబర్ నేరగాళ్ల రూపంలో దోచుకుంటున్నారని అన్నారు. ప్రజలందరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి యుండి మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఏదైనా సైబర్ నేరగాని చేతిలో మోసపోయిన వెంటనే 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ కి లేదా %ఫ్ట్రిజూం://ఏఎవతీఏతీఱఎవ.స్త్రశీజ.ఱఅ%/ ద్వారా ఫిర్యాదు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీ బ్యూరో డి.ఎస్.పి. వెంకటరమణ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి, కానిస్టేబుల్ కుమార్, శ్రారీనివాస్, డిజి ఎం రామస్వామి మేనేజర్ అనిల్, సేఫ్టీ అధికారి పొనుగోటి శ్రీనివాస్ సింగరేణి కార్మికులు అధికారులు పాల్గొన్నారు.

## మానవాళి మనుగడకు

## చెట్లే జీవనాధారం:: రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క

## ప్రతి ఒక్కరి భాధ్యత పర్యావరణాన్ని రక్షించాలి.



ప్రజాగొంతుక న్యూస్ /ములుగు జిల్లా/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు జూన్ 5 : హైదారాబాద్ లో మహాత్మా జ్యోతి రావు పూలే ప్రజా భవన్ లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కను నాటిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణా భివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెట్లు, మానవాళికి, మనిషి మనుగడకు, జీవనాధారం ప్రతి ఒక్కరూ ఈ విషయాన్ని గ్రహించి చెట్లను పెంచడం, వాటిని సంరక్షించడం చేయాలని తెలియజేశారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. చెట్టును మనం కాపాడితే, ఆ చెట్టు మనల్ని కాపాడుతుందని, మానవ జాతి మనుగడకు తొలి మెట్టు చెట్టు అని, మన మందరం భాధ్యత తీసుకొని మన పరిసరాల చుట్టూ, మన ఇళ్ల చుట్టూ మీరు పని చేసే కార్యాలయ ఆవరణం లో చెట్లను నాటి, పర్యావరణాన్ని పరిరక్షించేందుకు కంకణ బద్దులం కావాలని మంత్రి అన్నారు.

# ఐమాక్స్ లైట్లకు మోక్షం ఎప్పుడో...

**రెండు సంవత్సరాలనుండి నిరూపయోగంగా**

**ఉన్న ఐమాక్స్ లైట్లకు ప్రత్యేక అధికారులు చోరువ తీసుకోవాలి**

**దళిత సంఘం ప్రధాన కార్యదర్శి నాగని ఆంజనేయులు**

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో దళిత సంఘం ప్రధాన కార్యదర్శి నాగని ఆంజనేయులు ప్రజా గొంతుక పత్రికతో ఈ విధంగా మాట్లాడారు. గత రెండు సంవత్సరాల నుండి చిన్న గేట్ బాబు జగ్జీవన్ రావ్ ప్రధాన చౌరస్తా అదేవిధంగా పెద్ద గేట్ అంబేద్కర్ ప్రధాన చౌరస్తాలో ఐమాక్స్ లైట్లు వెలుగ లేక నిరుపయోగంగా ఉన్నాయని అన్నారు.ఈ విషయంపై పలుమార్లు విన్నవించిన అధికారులు పట్టించుకోవడంలేదని హెద్దెవా చేశారు.గ్రామంలో ఎంతోమంది వివిధ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు ఉన్నప్పటికీ కూడా ఈ ఐమాక్స్ లైట్ల గురించి పట్టించుకొ కపోవడం బాధాకరంగా ఉందని అన్నారు. ప్రధాన చౌరస్తాలలో లైట్లు సరిగా లేకపోవడంతో వివిధ గ్రామాలకు వెళ్లే ప్రయాణికులకు గాని స్థానిక గ్రామ ప్రజలకు గాని ప్రయాణ విషయంలో ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని గుర్తు చేశారు. గ్రామపంచాయతీ తరపున ఇప్పుడున్న ప్రత్యేక అధికారులు తాసిల్దార్ మురళీధర్ మరియు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి వెంటనే స్పందించి గ్రామానికి వెలుగు దివ్యలను ప్రసాదించాలని,గ్రామ ప్రజల తరపున దళిత సంఘం నుండి నాగని ఆంజనేయులు కోరినారు.

## జర్మన్ భాష శిక్షణ కోసం దరఖాస్తులు చేసుకోవాలి...

**- జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు**

ప్రజా గొంతుక పెద్దపల్లి :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మిక, ఉపాధి, శిక్షణ కర్మాగారాల శాఖ క్రింద రిజిస్టర్ అయిన తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్), ఫెడరల్ ఎంప్లాయిమెంట్ ఏజెన్సీ మధ్య కొనసాగుతున్న ట్రిపుల్ విన్ పార్టనర్ షిప్ లో భాగంగా జర్మన్ భాష శిక్షణ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు జర్మనీలో రిక్రూట్ అయ్యే నర్సుల కోసం జూన్ 10 లోగా జర్మన్ భాషా శిక్షణ లో ప్రత్యేక స్క్రీనింగ్, ఎన్రోల్మెంట్ ప్రోగ్రాం కోసం దరఖాస్తు చేసుకోవాలని, జిఎన్ఎమ్, బిఎస్సి కోర్సు చేసి ఉండి 21 నుండి 38 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉన్నవారు, తెలంగాణలో గుర్తింపు పొందిన కళాశాలల నుండి నర్సింగ్, ఐసీయూ, జెరియాట్రిక్స్, ఆర్థోపెడిక్స్, సైకియాట్రి, కార్డియాలజీ, నియోనాటల్, సర్జికల్ వార్డు మొదలగు వాటిలో కనీసం 3 సంవత్సరాల ప్రొఫెషనల్, క్లినికల్ పనిచేసిన అనుభవం కలిగిన వారితో పాటు జర్మన్ భాష నైపుణ్యం కలిగిన వాళ్ళు కూడా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ బి-1 భాషా శిక్షణను భారతదేశంలో విజయ వంతంగా పూర్తి చేసిన తర్వాత జర్మనీలో నర్సింగ్ అసిస్టెంట్ గాను, జర్మనీలో బీ-2, గుర్తింపు పరీక్షను క్లియర్ చేసిన తర్వాత రిజిస్టర్డ్ నర్స్ గా ప్రమోట్ చేయబడతారని, కనీస జీతం 2300-2800 యూరోలు, ఓవర్ టైం అలవెన్సులు మినహాయించి ఇవ్వనున్నట్లు తెలిపారు

జర్మనీ భాషపై ఉచిత శిక్షణ

ఇవ్వబడుతుందని, భాషా పరీక్ష విజయవంతంగా పూర్తి చేసిన తర్వాత ఎ-2 పరీక్షలు క్లియర్ చేసిన తర్వాత 250 యూరోలు, బి-1 పరీక్షను క్లియర్ చేసిన తర్వాత 250 యూరోలు స్టైఫండ్ చెల్లించబడుతుందని తెలిపారు ఎంపికైన అభ్యర్థులకు టామ్ కమ్, జర్మన్ భాగస్వామ్యం ద్వారా వీసా, ఇమిగ్రేషన్ ప్రక్రియ, వన్-వే విమాన టికెట్లు ఉచితంగా

అందించబడతాయని, ఇతర వివరాలకు 9908830438, 8919047600, 7032379066, 8499990304 నందు సంప్రదించాలని, %ఘఘ్.శీఎఘశీవ్.వశ్రీఖఅస్త్రుఖఋ.స్త్రశీజ.ఱఅ% తో పాటు టామ్ కామ్ మొబైల్ యాప్ నీ సందర్శించాలని జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు ఆ ప్రకటనలో తెలిపారు.

# విద్యుత్ అంతరాయాలు ఏర్పడితే సంప్రదించండి .....

**- విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ బి. సుదర్శన్**

ప్రజా గొంతుక పెద్దపల్లి :

జిల్లాలో విద్యుత్ సరఫరాలో ఏదైనా అంతరాయం ఏర్పడితే వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్లో సంప్రదించాలని పెద్దపల్లి విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ బొంకురి సుదర్శన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు జిల్లాలోని విద్యుత్ వినియోగదారులు తమకు ఏ విధమైన విద్యుత్ సమస్యలు ఉన్న వెంటనే సంబంధిత సెక్షన్ అధికారికి, విద్యుత్ బిల్లులకు సంబంధించిన సమస్యలు ఉంటే సంబంధిత అసిస్టెంట్ అకౌంట్ అధికారికి ఫోన్ ద్వారా తెలియజేస్తే వారి సమస్యలు పరిష్కరించ బడతాయని అన్నారు ప్రతి నెలా వినియోగదారులకు అందించే కరెంట్ బిల్లులలో సెక్షన్ అధికారి, అసిస్టెంట్ అకౌంట్ అధికారి ఫోన్ నెంబర్లు ముందు భాగాన క్రింద ప్రింట్ చేసి ఉంటాయని, వినియోగదారులు గమనించి వారి సమస్యలకు ఫోన్లో సంప్రదించాలని, ఒకవేళ సమస్య పరిష్కారం కాకపోతే పై అధికారులైన అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్, డివిజనల్ ఇంజనీర్ కు తెలిపి సమస్య పరిష్కరించు కోవచ్చని అన్నారు విద్యుత్ వినియోగదారులు తప్పనిసరిగా సంబంధిత సెక్షన్ ఎ.ఈ ఫోన్ నెంబర్ అందుబాటులో ఉంచుకోవాలని, విద్యుత్ అంతరాయాలు కలిగిన, ఏవైనా సమస్యలు ఉన్న ఆ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు విద్యుత్ ప్రజావాణి ప్రతినెల మొదటి బుధవారం నిర్వహించబడుతుందని, దానికి అనుగుణంగా ఈరోజు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను నిర్వహించామని, ఇదే విధంగా ప్రతినెల మొదటి బుధవారం రోజున విద్యుత్ ప్రజావాణి కార్యక్రమాన్ని చీకురాయి రోడ్డు ఎదురుగా ఉన్న సూపరింటెండెంట్ ఇంజనీరు కార్యాలయం నందు నిర్వహించబడుతుందని తెలిపారు ప్రతి సెక్షన్ కార్యాలయం నందు వినియోగ దారుల ఫిర్యాదులను నమోదు చేసుకునేందుకు రిజిస్టర్ అందుబాటులో ఉందని, దానిలో వినియోగదారులు సమస్య వివరణ నమోదు చేసుకోవాలని, ఫిర్యాదుపై ఆ సెక్షన్ అధికారి సత్వర్వమే సమస్య పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను టోల్ ఫ్రీ నెంబర్ 1912, 180004250028 నందు సైతం ఫిర్యాదు చేయవచ్చని, పెద్దపల్లిలోనీ సూపరింటెండెంట్ ఇంజనీరు కార్యాలయం నందు ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 7901628367 నందు కూడా వినియోగదారులు తమ సమస్యలు తెలియజేయవచ్చని అన్నారు



| విద్యుత్ శాఖ -పెద్దపల్లి జిల్లా పరిధి లోని సెక్షన్ మరియు సెక్షన్ ఆఫీసర్ ల ఫోను నంబర్లు | |
|---|---|
| సెక్షన్ ఆఫీస్ | ఫోను నంబరు |
| పెద్దపల్లి టౌన్-1 | 9440811483 |
| శాంతి నగర్ | 8333923890 |
| రామవాపూర్ | 9440811484 |
| బొంపల్లి | 9491058668 |
| సుల్తానాబాద్ | 9440811487 |
| కనుకుల | 9177454567 |
| కాట్నపల్లి | 9440814887 |
| ఎలిగేడు | 9000109442 |
| కాల్వ శ్రీరాంపూర్ | 9440811490 |
| ఓదెల | 9440811489 |
| పొత్కపల్లి | 8333923887 |
| ధర్మారం | 9440811485 |
| ఖిలావనపర్తి | 8333923886 |
| జూలపల్లి | 9440811488 |
| మంథని | 9440811491 |
| ఎక్లాస్పూర్ | 9866236797 |
| ముత్తారం | 9440811492 |
| కమాన్పూర్ | 9440811494 |
| బేగంపేట్ | 8333923883 |
| గోదావరిఖని ఈస్ట్ | 9440811497 |
| మార్కండేయ కాలనీ | 8309641790 |
| పీ.జి. సెంటర్ | 9440811500 |
| గోదావరిఖని వెస్ట్ | 9440811498 |
| రామగుండము | 9440811499 |
| బసంత్ నగర్ | 8333923882 |
| అంతర్గం | 7901678205 |
| మేడిపల్లి | 9885594486 |

రాబోయే వర్షాకాలంలో వినియోగదారులు వర్షం పడే సమయంలో, ఉరుములు మెరుపులు వచ్చినప్పుడు విద్యుత్ వైర్లు తెగిపడే అవకాశం ఉంటుందని, విద్యుత్ లైన్ల క్రింద ఉండవద్దని, కరెంటు స్తంభాలకు ఉన్న స్టే వైర్లు తాకరాదని, రాత్రి బాగా వర్షం వచ్చినప్పుడు తెల్లవారుజామున రైతులు పొలానికి వెళ్లే సమయంలో జాగ్రత్తగా ఉండాలని అన్నారు

కరెంటు వైర్ కింద పడి ఉంటే దానిని ఎట్టి పరిస్థితుల్లో తాకరాదని, పొలంలో ఒకవేళ జారి ఉన్న వైర్లు క్రిందికి ఉంటే ఆ సమాచారాన్ని వెంటనే ఏఈ లేదా లైన్ మ్యాన్ కు తెలియజేయాలని, ఎవరైనా రైతులు పొలం చుట్టూ ఫినిషింగ్ కు కరెంటు తగిలిస్తే వారి సమాచారం సెక్షన్ ఏ.ఈ కు తెలియజేయాలని, రేకుల షెడ్డులో ఉన్న వారు సర్వీస్ వైరును పోల్ నుంచి మీటర్ వరకు డైరెక్ట్ గా ఇన్సులేటెడ్ జి.ఐ వైరుతో క్లిప్పింగ్ చేసి డిపార్ట్మెంట్ స్టాఫ్ తో పెట్టించాలని అన్నారు

రైతుల పొలంలో గాని, వినియోగదారులు గృహ సంబంధించిన వారు గానీ మోటార్ నీ ఎర్త్ వైర్ లేకుండా వినియోగించరాదని, సరైన ఇన్సులేటెడ్ మెటీరియల్ ఉపయోగించి ప్రమాదం నుంచి రక్షింపబడాలని సుదర్శన్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## 10వ తరగతి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ

## హిందీ పరీక్ష ప్రశాంతం...

**-డిఈవో డి.మాధవి**

ప్రజా గొంతుక పెద్దపల్లి :

10వ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ హిందీ పరీక్ష ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు

జిల్లాలో జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో నిర్వహిస్తున్న పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు సందర్భంగా బుధవారం నిర్వహించిన హిందీ పరీక్షకు 14 మంది పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా, ఒక్క విద్యార్థి హాజరైనట్లు తెలిపారు. డి.ఈ.ఓ, అసిస్టెంట్ కమీషనర్ పరీక్షల విభాగం పరీక్షా కేంద్రాన్నిపర్యవేక్షించి, ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని, హిందీ పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు డి.ఈ.ఓ. మాధవి ఆ ప్రకటనలో తెలిపారు

## అగ్ని ప్రమాదాల నివారణకు

## తీసుకోవల్సిన జాగ్రత్తలపై అవగాహన...

**- స్టేషన్ ఫైర్ ఆఫీసర్ డి.శ్రీనివాస్**

ప్రజా గొంతుక పెద్దపల్లి :



జిల్లాలోని పలు ఆసుపత్రులలో వైద్య సిబ్బందికి అగ్ని ప్రమాదాలు సంభవించ కుండా తీసుకోవల్సిన జాగ్రత్తలు, ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగిందని పెద్దపల్లి స్టేషన్ ఫైర్ ఆఫీసర్ డి.శ్రీనివాస్ తెలిపారు

బుధవారం పెద్దపల్లి పట్టణంలోని సాయి వంశీ, ఆర్కే హాస్పిటల్స్ నందు వైద్యులకు, వైద్య సిబ్బందికి ఎలక్ట్రికల్ ఫైర్స్ సంభవించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఫైర్ సేఫ్టీ సిస్టమ్, ఎమర్జెన్సీ డోర్ కలిగి ఉండాలని తెలిపారు. ముఖ్యంగా ఆసుపత్రులలో అగ్ని ప్రమాదం జరిగినప్పుడు రోగులను రక్షించే విధానం వైద్య సిబ్బందికి వివరించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫైర్ మాన్ ఎండి. ప్రవీణ్ కుమార్, హొం గార్డు ఎండి. అజ్జు, తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ గురుకులానికి అద్దె భవనం కావాలి: టీఎస్, డబ్ల్యూ ఆర్ ఎస్, డి సి ఓ యాదగిరి.ములుగు జిల్లా కేంద్ర పరిధిలోని ఆసక్తిగలవారు సంప్రదించండి.

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు జిల్లా/ప్రతినిధి: కె అనిల్ కుమార్.



**ములుగు జూన్ 5:తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలకు,ములుగు జిల్లా కేంద్ర పరిధిలో అద్దె భవనం కావాలని, టీఎస్ డబ్ల్యూ ఆర్ఎస్ డిసిఓ, యాదగిరి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ములుగు జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ బాలికల గురుకులం కొనసా గించడానికి అద్దె భవనం, అన్ని వసతులతో 16 క్లాస్ రూమ్ లు, డైనింగ్ హాలు, ల్యాబులు, తదితర వసతులతో కూడిన భవనం అవసరం ఉందని డి సి ఓ యాదగిరి తెలిపారు. ఈ భవనంలో ఐదవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు, తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ములుగు జిల్లా కేంద్ర పరిధిలోని ఆసక్తి గలవారు పూర్తి వివరాల కోసం 9704550188 ములుగు డిసిఒ యాదగిరిని సంప్రదించ గలరని తెలిపారు.**

## భారీమెజారిటీతో గెలుపొందిన ఈటెల రాజేందర్ కు శుభాకాంక్షలు తెల్పిన జీడిమెట్ల కార్పొరేటర్ తారా చంద్రా రెడ్డి



ప్రజా గొంతుక  కుత్బుల్లాపూర్:

భారత పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో భాగంగా మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ తో ఘన విజయం సాధించిన ఈటెల రాజేందర్ ను వారి సతీమణి ఈటెల జమున కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన 132 జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ తారా చంద్రా రెడ్డి.ఈ కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీజేపీ సీనియర్ నాయకులు చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి, మహిళానాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సామాగ్రి కి భద్రత ఏర్పాట్లు: ములుగు జిల్లా ఎన్నికల అధికారిని, కలెక్టర్ ఇలా త్రిపాఠి

### -ఎన్నికల పిటిషన్ గడువు ముగిసే వరకు భద్రత నడుమ ఎన్నికల సామాగ్రి.



ప్రజాగొంతుక న్యూస్ /ములుగు జిల్లా/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు జూన్ 5: ఎన్నికల సామాగ్రికి పటిష్ట భద్రత కల్పించినట్లు జిల్లా ఎన్నికల అధికారిని, కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.

మంగళవారం రాత్రి జిల్లా పరిధిలో గల ములుగు అసెంబ్లి నియోజకవర్గం చెందిన మహ బూబాబాద్ నుండి, కౌంటింగ్ ముగిసిన అనంతరం తిరిగి వచ్చిన ఈవీఎంలు, వివి ప్యాట్ లతో పాటు ఎన్నికల సంబంధ పేపర్ లు (సామాగ్రి)ని కలెక్టర్ పరిశీలించి, కలెక్టరేట్ లోని ఈ వి ఎం గోడౌన్ లో భద్రత పరచి, సీల్ వేసి భద్రత కల్పించడం జరిగిందని ఈ సందర్భం గా కలెక్టర్ తెలిపారు.ఎన్నికల మెటీరియల్ ను 45 రోజుల పాటు ఎన్నికల పిటిషన్ గడువు ముగిసే వరకు పటిష్ట భద్రతలో, నిత్యం పర్యవేక్షణలో ఉంచడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమం లో కలెక్టరేట్ ఏ ఓ, రాజ్ కుమార్, సంబంధిత ఎన్నికల అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ జన్మదిన వేడుకలు...



ప్రజా గొంతుక ఉమ్మడి కరీంనగర్ జిల్లా :

కరీంనగర్ జిల్లా కోర్టు రెండవ అదనపు జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ అరెల్లి రాములు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగినాయి బుదవారం కరీంనగర్ జిల్లా కోర్టులో బార్ అసోసియేషన్ సమావేశ మందిరంలో ఆరెల్లి రాములు జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు రామేశ్వరరావు, కొరివి వేణుగోపాల్ , కొత్త ప్రకాష్, సుధగోని జనార్దన్ గౌడ్, వాల మహేందర్ రావు, కొండూరి మహేందర్ గౌడ్, దాసరి రాంరెడ్డి, డి వి రమణ, మద్దికుంట కిషన్ రావు, గిన్నె సతీష్, బార్ అసోసియేషన్ ఈసీ మెంబర్ బెజ్జంకి శ్రీకాంత్ తదితరులు పాల్గొని రాములు కు జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజాపాలనలో అభివృద్ధి సాధిద్దాం

మెజార్టీ అందించిన ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు

కాంగ్రెస్, పార్టీ సీనియర్ నాయకులు దిడ్డిగా రమేష్

ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.



జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దిడ్డిగా రమేష్ మాట్లాడుతూ,బచ్చన్నపేట బూత్ నెంబర్ 123 లో కాంగ్రెస్ పార్టీకి ప్రభుత్వానికి మద్దతుగా ఓటు వేసి మెజారిటీ 159ఓట్లు వేసి ఆశీర్వదించిన గ్రామ ప్రజలకుబూత్ కమిటీ సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపిన వారందరికీ అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు పథకాలు ప్రతి ఇంటికి చేరవేసే విధంగా కృషి చేస్తామని అన్నారు.

## గడ్డం వంశీకృష్ణ భారీ మెజార్టీతో గెలవడంతో మొక్కలు తీర్చుకున్న నాయకులు..

– మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్

పెద్దపల్లి జిల్లా ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యునిగా గడ్డం వంశీకృష్ణ భారీ మెజార్టీతో గెలవడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం భక్తులకు సీట్ల పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఓదెల మల్లన్న ఆలయంలో వంశీ గెలవాలని ముడుపు కట్టి ముక్కుకోవడం జరిగిందని నిన్న భారీ మెజార్టీతో గెలుపొందడంతో ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి స్వామివారికి మొక్కలు సమర్పించడం జరిగిందని తెలిపారు వంశీ కి శు భాకాంక్షలు తెలియజేస్తూ..వారు గెలుపు కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తకు , నాయకులకు కాంగ్రెసుకు ఓటు వేసిన ప్రజలందరికీ కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రి శ్రీధర్ బాబు శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు,ఎంపీ గడ్డం వంశీ కృష్ణ నాయకత్వంలో ఈ ప్రాంతని అభివృద్ధి చేసుకుందామని అన్నారు ఉద్యమకారుల సంక్షేమానికి వంశీ కృషి చేస్తారని ఆశిస్తున్నామని తెలిపారు ఓదెల మల్లన్న గుడిని ప్రజా ప్రభుత్వంలో పెద్దల సహకారంతో అభివృద్ధి



చేసుకుందామని అన్నారుఈ కార్యక్రమంలో పలకల కరుణాకర్ రెడ్డి , అనుకూరి పురుషోత్తం రెడ్డి , రాములు , తాత ఐలయ్య , గడ్డం బన్నీ , మొగిలి సంపతి , మొగిలి కొమరయ్య , మద్దూరి రాజు , చంద్రయ్య , అగ్రహారం సంపతి , శ్రీనివాస్ , గుంటి వినయ్ పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలి

### -కార్మికుల సమస్యలు పరిష్కరించాలి...

### -యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎరవెల్లి ముత్యంరావు

ప్రజా గొంతుక పెద్దపల్లి :

తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్, పెద్దపల్లి జిల్లా కమిటీ సమావేశం బుధవారం స్థానిక శాంతినగర్ లోని సిఐటియు ఆఫీసులో జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎర్రవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ,గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు గత మూడు నెలలుగా పెండింగ్లో ఉన్నాయని అదే విధంగా గత సమ్మె కాల వేతనం కూడా ఇప్పటివరకు చెల్లించకుండా పెండింగ్లో పెట్టారని,రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం నుండి, కేంద్ర ప్రభుత్వం గత ఆరు మాసాల నుండి గ్రామపంచాయతీలకు ఇవ్వవలసిన గ్రాండ్స్ ఇవ్వకపోవడం మూలంగా ఈ వేతనాలు పెండింగ్ ఉన్నాయని, ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రాండ్స్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, పీఎఫ్,ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, కారోబార్లను గ్రామ సహాయ కార్యదర్శిగా తీసుకోవాలని తదితర డిమాండ్లతో దశల వారి ఆందోళనలు నిర్వహించాలని, అందుకు జూన్11 నుంచి 15 వరకు స్థానిక అధికారులకు,




ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు ఇవ్వడం,15 నుండి 20 లోపు ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇవ్వడం, జూన్ 26న చలో కలెక్టరేట్ నిర్వహించాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి, కాజా వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మామిడిపల్లి తిరుపతి, నరేష్, సంపత్,నగేష్,ఎండి గౌసుద్దీన్, అశోక్, కుమార్, బానయ్య, మల్లేష్, ఆకుల రాజయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలు ఆధైర్య పడవద్దు, అండగా ఉంటాం

### -టిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి

ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం




కార్యకర్తలు ఎవరు ఆధైర్య పడవద్దు అని టిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ , 2001 నుండి ఎన్నో ఉద్యమాలు చేసి, తెలంగాణ సాధించడంలో కీలక పాత్ర పోషించిన బిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ సీఎం కేసీఆర్ కు మనము అండగా నిలవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఓటమిలతో ఎవరు కృంగిపోకుండా కార్యకర్తలు ఉండాలని , కార్యకర్తలను కాపాడుకోవడానికి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మనకు ఎప్పుడూ అండగా ఉంటారని అన్నారు .రాబోయే ఐదు సంవత్సరాలలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ అండగా నిలిచి కృషి చేయాలని కోరారు. ఇలాంటి ఓటములకు ఆధైర్య పడవద్దు అని పిలుపునిచ్చారు.

## ఎంపీగా కడియం కావ్య గెలుపొందడం పట్ల హర్షం.



### - తొర్రూరు వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ జిలకర యాలాద్రి

నెల్లికుదురు :

వరంగల్ పార్లమెంటు అభ్యర్థిగా కడియం కావ్య గెలుపొందడం పట్ల విజయోతవ సభలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపి బుకే ఇచ్చి హర్ష వ్యక్తం ప్రకటించినట్లు తోరూర్ వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ జిలకర యాలాద్రి తెలిపాడు బుధవారం ఆయన మాట్లాడుతూ.. స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆయన కూతురు కడియం కావ్య మెజారిటీ ఓట్లతో గెలుపొందడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు ఆమెతోనే ఈ ప్రాంతం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో బండ్ల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గంగుల శ్రీనివాస్ నాయకులు జిలకర కృష్ణకర్ కడియం రాజు రఫిక్ కడియం విశ్వకాంత్ తో పాటు కొంతమంది పాల్గొన్నారు.



పాల్గొన్న , ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జంగిలి సాయిబాబా, చింతల మధు కృష్ణ

# ఘనంగా మాజీ సర్పంచ్ జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి /బచ్చన్నపేట మండలం:
జనగామ జిల్లా, బచ్చన్నపేట మండల కేంద్రంలో మాజీ సాహస సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సామాజికవేత్త గిద్దెల రమేష్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, జర్నలిస్టులు, యువ నాయకుల అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా, శాలువలతో సత్కరించి కేకులు కట్ చేపించి జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. ఇంకా మరెన్నో వేడుకలు జరుపుకోవాలని ఆ దేవుని వేడుకున్నట్టుగా తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలకిషన్ గౌడ్, జంగిటి నరేష్, చెరుకూరి శ్రీనివాస్ ,దాచేపల్లి మల్లేశం, రాములు, అశోక్, ఐలయ్య, కర్ణాకర్, సిద్దులు ,మోహన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు వేణు గౌడ్,మచ్చ సందీప్,నాగరాజు, కరుణాకర్,అఖిల్ మాల,పొన్నం శ్రీకాంత్,అభి,రసూల్,నరసింహ, భాస్కర్ఉదయ్,భాను,సునీల్,సుమర్,అజయ్,అరవింద్, తదితులు పాల్గొన్నారు...



జన్మదిన వేడుకల్లో పాల్గొన్న దాచేపల్లి మల్లేశం, అశోక్ ,రాములు



జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు




జన్మదిన వేడుకల్లో పాల్గొన్న దాచేపల్లి మల్లేశం, అశోక్ ,రాములు

## చామల గెలుపుకు కృషి చేసిన ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు ధన్యవాదాలు



- పార్టీ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మేడ శ్రీనివాస్

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

13వ వార్డు ధర్మకంచలో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మేడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను సమ

మాయత్వం చేసి ఒక్క తాటిపై నడిపించి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన భువనగిరి పార్లమెంటు అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుకు బాటలు వేసి జనగామ నియోజకవర్గంలో సుమారు 40 వేల మెజార్టీ వచ్చేలా కృషిచేసిన జనగామ జిల్లా అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కి మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేస్తూ, శ్రమించిన ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు ధన్యవాదాలు తెలిపారు.జనగామ నియోజకవర్గంలోనే జనగామ పట్టణంలోని ధర్మకంచ 13వ వార్డులో 263 లో గల బూత్ లో 605 ఓట్ల మెజార్టీ ఇచ్చిన వార్డు ప్రజలకు13వ వార్డు కాంగ్రెస్ పార్టీ పక్షాన ధన్యవాదాలు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 13 వ వార్డు అధ్యక్షుడు మిద్దేపాక స్టాలిన్,కార్యదర్శులు,యూత్ కాంగ్రెస్,మహిళా కాంగ్రెస్,ఎస్ సి సెల్,బీసీ సెల్,ఎన్.ఎస్.యు.ఐ కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# చామల ను కలిసిన మహమ్మద్ జమాల్ షరీఫ్ అడ్వకేట్

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

భువనగిరి ఎంపీగా భారీ మెజార్టీతో విజయం సాదించిన చామల కిరణ్ కుమార్ రెడ్డి ని భువనగిరి పార్లమెంటరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ ఇంఛార్జ్ జమాల్ షరీఫ్ మర్యాద పూర్వకంగా కలిశారు.అనంతరం శాలువాతో సత్కరించి స్వీట్లు తినిపించారు.తన గెలుపు కోసం మైనార్టీలు ఎంతో సహకరించారని,ఇతరులు కూడ చాల కష్టపడి పనీ చేశారని,అందరికి పేరు పేరున చామల ధన్యావాదములు తెలిపారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తి చేయలని చామల ను షరీఫ్ కోరారు.పార్లమెంట్ పరిధిలో ముస్లిం మైనార్టిలకు ఎప్పుడు ఏదైన



అవసరం ఉంటే కలిసి పని చేయాలని చామల కోరారు.వారి వెంట నజీర్,వాజిద్,రఫీ, అరిఫ్,బాబా అహ్మద్,తదితరులు ఉన్నారు.

## పురుగుల మందు తాగి యువకుడు మృతి

ప్రజా గొంతుక ఓదెల :



పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓదెల గ్రామానికి చెందిన కానుగంటి లక్ష్మీపతి (26) అతను వృత్తిరీత్యా వ్యవసాయ మరియు హార్వెస్టర్ డ్రైవర్ గా పనిచేస్తుండేవాడు అతనికి 2018 వ సంవత్సరంలో ములుగు జిల్లాకు చెందిన స్రవంతి తో వివాహమైంది కాకుంటే వారికి ఇంకా సంతానం కలగలేదు, మృతుడు లక్ష్మీపతి తన భార్య స్రవంతి మరియు తల్లి లక్ష్మితో ఎప్పటికీ తనకు సంతానం కలగలేదని చెప్పుతూ బాధపడుతూ, ఇదే క్రమంలో తీవ్రంగా మద్యానికి బానిసై మంగళవారం ఉదయం 10 గంటలకు ఇంట్లో నుంచి బయటికి వెళ్లి లక్ష్మీపతి

పోత్కపల్లి గ్రామ శివారులోని ఎల్లమ్మ గుడి పరిసర ప్రాంతంలో పురుగుల మందు తాగినాడని, ఈ విషయం తెలిసిన లక్ష్మీపతి అన్న బిక్షపతి ఓదెల గ్రామానికి సమాచారం అందించగా, అపస్మారక స్థితిలో పురుగుల మందు తాగి పడి ఉన్న లక్ష్మీపతి ని సుల్తాన్ బాద్.కరీంనగర్ గవర్నమెంట్ ఆసుపత్రికి మెరుగైన చికిత్స గురించి అపెక్స్ హాస్పిటల్ లో చేర్పించగా చికిత్స పొందుతూ బుధవారం మధ్యాహ్నం చనిపోయినాడు, తన భర్త సంతానం కలగడం లేదని మద్యానికి బానిసై తీవ్ర మనోవేదనకు గురై జీవితం మీద విరక్తి చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని, మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయనైనదని పోత్కపల్లి ఏఎస్ఐ సుధాకర్ తెలిపారు.

# ప్రజాతీర్పును గౌరవిస్తాం

-ప్రజాతీర్పును గౌరవిస్తాం
- సీపీఐ(ఎం)ను ఆదరించిన ఓటర్లకు కృతజ్ఞతలు
- ఎన్నికల్లో పోటీ చేసి లక్ష్యాలను చేరుకున్నాం
- ప్రజా పోరాటాలు ఆగవు : సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్

భువనగిరి:

భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికలలో ప్రజాతీర్పును గౌరవిస్తున్నామని, సీపీఐ(ఎం)ను ఆదరించిన ఓటర్లకు ఆ పార్టీ ఎంపీ అభ్యర్థి, జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవన్‌లో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల్లో పోటీ చేయడానికి ప్రజలే సీపీఐ(ఎం)కు విరాళాలు ఇచ్చి ఓట్లు వేశారని తెలిపారు. గతం కన్నా అధికంగా ఓట్లు వేసి ఆదరించారని, వారికి కృతజ్ఞతలు తెలిపారు. భువనగిరి ఎంపీగా గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల సందర్భంగా అభ్యర్థులు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. ఎన్నికల్లో పోటీ చేయడానికి సీపీఐ(ఎం) మూడు లక్ష్యాలతో ముందుకొచ్చిందన్నారు. పార్టీ చరిత్రను, విశిష్టతను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్న లక్ష్యాన్ని సాధించామని తెలిపారు. ప్రజా పోరాటాలతో వచ్చిన ఫలితాలను ప్రజలకు వివరించామన్నారు. వీటితోపాటు ఇతర పార్టీలు చేస్తున్న అవినీతి, అక్రమాలను బయట పెట్టామని చెప్పారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, వైఫల్యాలు, మతోన్మాద, ఆర్థిక, రాజకీయాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురాగలిగామన్నారు.




ఎన్నికల సందర్భంగా తనకు సహకరించిన పార్టీ రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ, మండల, గ్రామ కమిటీలు, పార్టీ సానుభూతిపరులు, శ్రేయోభిలాషులకు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సీపీఐ(ఎం)కి వచ్చిన ఓట్లపై సమీక్ష చేసి లోపాలను సరిదిద్దుకుంటామని చెప్పారు. భువనగిరి ఎంపీగా ఎన్నికైన చామల కిరణ్‌కుమార్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వం నుంచి ఈ ప్రాంత అభివృద్ధికి నిధులు తీసుకు రావాలని కోరారు.ఎయిమ్స్ వైద్యశాలలో పూర్తిస్థాయి లో సేవల కోసం పోరాటం చేస్తామన్నారు. జిల్లా కేంద్రంలో పలు ఎక్స్‌ప్రెస్ రైళ్ల నిలుపుదలతో పాటు మెట్రో, ఎమ్ఎమ్‌టీఎస్ రైళ్ల రాక కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన చేస్తామన్నారు. ఎన్నికల సందర్భంగా చౌటుప్పల్, ఇబ్రహీంపట్నం ప్రాంతాలకు రైలు సౌకర్యం కల్పిస్తా మని మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. దాన్ని అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, దాసరి పాండు, కల్లూరు మల్లేశం, మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ పాల్గొన్నారు.

# 2030 నాటికి మానవ మనుగడే ప్రశ్నార్థకం

-2030 నాటికి మానవ మనుగడే ప్రశ్నార్థకం%-% భూమి ఎడారీకరణను నివారించాలి

- రిటైర్డ్ శాస్త్రవేత్త, ప్రముఖ పర్యావరణవేత్త డాక్టర్ కె.బాబురావు

-బంజారాహిల్స్

దేశంలో ఉష్ణోగ్రతలు ప్రస్తుతంలాగే పెరిగితే 2030 నాటికి మానవ మనుగడే ప్రశ్నార్థకం అవుతుందని రిటైర్డ్ శాస్త్రవేత్త, ప్రముఖ పర్యావరణవేత్త డాక్టర్ కె.బాబురావు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ జిందాబాద్, హైదరాబాద్ సిటిజన్స్ ఫోరం ఆధ్వర్యంలో బుధవారం నెక్లెస్ రోడ్డులోని లవ్ హైదరాబాద్ వద్ద మానవహారం నిర్వహించారు. "సేవ్ హుస్సేన్ సాగర్ %-% సేవ్ హైదరాబాద్" నినాదాలు ఇచ్చారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ.. ఈ సంవత్సరం ఐక్యరాజ్యసమితి "మనభూమి %-% మన భవిత" నినాదంతో భూమి ఎడారీకరణను నిరోధించాలని, భూమిని కాపాడాలని, పర్యావరణాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చిందని చెప్పారు. రాష్ట్రంలో ఎడారీకరణ 23 శాతంగా ఉండి, పెరుగుతున్న పరిస్థితి ఉందన్నారు. దీనిని నిరోధించాలన్నారు. గత ప్రభుత్వం విద్యుత్ అవసరాల కోసం విచ్చలవిడిగా థర్మల్ ప్లాంట్లను ప్రోత్సహించిందని, ఫలితంగా పర్యావరణానికి తీవ్ర విఘాతం ఏర్పడిందని తెలిపారు. దీనిని సమీక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఆ సమీక్షను ఆర్థిక దుర్వినియోగం అనే కోణంలోనే చూస్తున్నదని, పర్యావరణ కోణంలో కూడా పరిశీలన జరగాలని సూచించారు. నగరాన్ని ఫార్మా హబ్‌గా మార్చి పెట్టుబడిదారుల లాభాల కేంద్రంగా మారుతున్నారని, కానీ పర్యావరణపరంగా నగరం తీవ్ర ప్రమాదంలో ఉందన్నారు.




సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి మాట్లాడుతూ.. హుస్సేన్ సాగర్ మంచి నీటి సాగర్‌గా ఉండేదని, నేడు కాలుష్య కేంద్రంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. పారిశ్రామిక వ్యర్థాలు ముఖ్యంగా ఫార్మా వ్యర్థాలు సాగర్‌లోకి వదులుతున్నారని, దాన్ని నివారించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. హుస్సేన్ సాగర్‌ను ప్రక్షాళన చేసి మంచినీటి కొలనుగా మారుస్తామని ప్రగల్భాలు పలికిన కేసీఆర్ ప్రభుత్వం.. ఆచరణలో కొబ్బరిలా హుస్సేన్ సాగర్‌ను భక్షించారని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం మూసీ, హుస్సేన్‌సాగర్ పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో "మనభూమి-మన భవిత" అనే ఐక్యరాజ్యసమితి నినాదాన్ని ప్రతిబింబించేలా చేసిన "భూగోళం చిహ్నం" ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. హైదరాబాద్ జిందాబాద్ ప్రధాన కార్యదర్శి కె.వీరయ్య అధ్యక్షత వహించగా, ఎం.శ్రీనివాసరావు వందన సమర్పణ చేశారు. హైదరాబాద్ జిందాబాద్ నాయకులు మల్లం రమేష్, పి.శ్రీనివాస్, మోహన్, సైదులు, సుకుమార్, రాజమౌళి, అస్మిత, సంగీత, మాధవి, శ్రీవల్లి, గోపాల్, నర్సింగ్‌రావు, రమేష్, రఘు, మల్లయ్య, బాబు పాల్గొన్నారు.